**నిజం చెపుతాం**
**Nijam Cheputham**
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 24-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 211 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

హైదరాబాద్,సెప్టెంబర్23 నిజం చెపుతాం

హైదారాబాద్ మహా నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది. తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట, హబ్సి గూడ, నాచారం, మల్లాపూర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట్, సైదాబాద్, సరూర్ నగర్, కోఠి, చాంద్రయణగుట్ట, మాదాపూర్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది

## సమయపాలన పాటించని ఎంపీడీవో అధికారులు



3





## తిరుమల ఆలయంలో శాంతి హోమం

- పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంలో ప్రోక్షణ
- ఒకరోజు హోమంతో అంతటా సంప్రోక్షణ కార్యక్రమం
- స్వచ్ఛమైన నేతితోనే లడ్డూలు..ఇతర ప్రసాదాల తయారీ
- తితిదే ఈవో శ్యామలరావు, ప్రధానార్చకుల వివరణ

తిరుమల,సెప్టెంబర్23 నిజం చెపుతాం

శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మహా శాంతియాగం చేపట్టారు. పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం పూర్తి అయ్యింది. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహాశాంతి యాగాన్ని నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు హోమం నిర్వహించారు. ముందుగా మహాశాంతి యాగం, వాస్తు హోమం నిర్వహణ జరిగింది.

కాగా శ్రీవారికి నిర్వహించే ఆర్జితసేవలకు ఆటంకం కలగకుండా ఒక్కరోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు. ప్రస్తుతం మహాశాంతియాగం ముగియగా.. పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంతో పాటు వకుళ మాత పోటు, లడ్డు పోటు, బూందీ పోటు, ప్రసాద విక్రయశాలల్లో అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం తితిదే ఈవో శ్యామలరావు, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహానైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది.

## భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత

- ప్రధాని మోడీ పర్యటనలో అమెరికా నిర్ణయం
- క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదని మోడీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ,సెప్టెంబర్23(నిజం చెపుతాం

4 వేల పురాతన వస్తువులను అమెరికా భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ 19వేల సీఈ - వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులు; ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించు కోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల క్రితం ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు.

క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ రీజియన్ లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్ల)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు. క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్-మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు.

## దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ బాధ్యతలు

- కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్న సిఎం
- సిఎం సీటు పక్కన సీటు వేసుకుని బాధ్యతలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్23నిజం చెపుతాం

దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్(ంంఖ) ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామాయణం లోని ఓ సందర్భాన్ని ప్రస్తావించారు. నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజీవ్రాల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో దిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుందని ఆతిశీ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించడంతో..రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు.

## చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే

**దీనిని పోక్సో చట్టంలో చేర్చాలని కేంద్రానికి సూచన**

**మద్రాస్ హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ సుప్రీం తీర్పు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్23(నిజం చెపుతాం

చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిని చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, ఆ వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరమేనని వెల్లడించింది. ఈమేరకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ఇలాంటి తీర్పునిచ్చి హైకోర్టు ఘోరమైన తప్పిదం చేసిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి పలు సూచనలు చేసింది. పోక్సో చట్టంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ అనే పదాన్ని 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూసివ్ మెటీరియల్' అనే పదంతో మారుస్తూ పోక్సో చట్టానికి సవరణలు చేయాలని పార్లమెంట్‌కు తెలిపింది. ఆ సవరణలు అమల్లోకి వచ్చేవరకు దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసుకోవచ్చని తెలిపింది. ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని ఆదేశించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడిపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ జనవరి 11న మద్రాసు హైకోర్టు ఆదేశాలిచ్చింది.

## ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం

- ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి దారుణం
- వరుస దాడుల వెనక కాంగ్రెస్ కుట్రలు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘాటు విమర్శలు



మెదక్,సెప్టెంబర్23 నిజం చెపుతాం

ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను పూర్తిగా కాలరాస్తుందని మండి పడ్డారు. నర్సాపూర్ గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మొన్న సిద్దిపేటలో నా కార్యాలయం మీద దాడి కావచ్చు, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గూండాయిజం రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుంది అని హరీశ్‌రావు తెలిపారు.తెలంగాణకున్న మంచి పేరును మంటగలిపి.. ఈరోజు బీహార్‌లాగా తెలంగాణను మారుస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నిన్న సునీతా లక్ష్మారెడ్డి ఇంటిమీద జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడి అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయి. ఎమ్మెల్యే నివాసంలో లేనప్పుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేయాలని, ఎమ్మెల్యే ఇంటి ముందు పటాకులు కాల్చడం, ఇంట్లోకి పటాకులు విసరడం ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అప్పుడే ఎస్పీ, ఐజీతో మాట్లాడాను.. వెంటనే కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దాడి చేశారన్న విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నది. అంతే కాకుండా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌పై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు. హెడ్ కానిస్టేబుల్ చేతిలోని ఫోన్ లాక్కొని నెట్టేస్తే, ఆయన కింద పడిపోయాడు. పోలీసులపై దాడి జరిగినా కేసు నమోదు చేయడం లేదు. కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడుతున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. పోలీసు అధికారులు ఒక విషయం గుర్తుపెట్టుకోండి ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి శాశ్వతం కాదు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.. ఏనాడైనా ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా? ఫిర్యాదు ఇచ్చిన 24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్ గూండాల రాజ్యంలో ఎఫ్ఐఆర్్÷ల్ చేయరు.. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయరు. వెంటనే గోమారంలో దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్ట్ చేయాలి.

## సిఎం రేవంత్‌తో మహేశ్ దంపతుల భేటీ

**వరదబాధితులకు 50లక్షల చెక్కు అందచేత**



హైదరాబాద్,సెప్టెంబర్23(నిజం చెపుతాం

ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందతూనే ఉన్నాయి. తాజాగా సినీ నటుడు మహేష్ బాబు దంపతులు రూ.50 లక్షలు విరాళం అందజేసారు. కథానాయకుడు మహేశ్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన రూ.50 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పొడవాటి జుత్తు, గడ్డంతో మహేశ్ న్యూలుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. తన తదుపరి చిత్రంలో ఆయన ఈ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం.

## తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 23,(నిజంచెపుతాం) :సంస్థాన్ నారాయణపురం తెలంగాణ నూతన డైలీ చైర్మన్ గా నియమితులైన గుత్తా అమిత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బగ్యారి శంకర్ మృతి సిపిఎం ఉద్యమానికి తీరని లోటు



సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 23(నిజం చెపుతాం)

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు,జమీలాపేట సిపిఎం శాఖ మాజీ కార్యదర్శి,వ్యవసాయ కార్మిక సంఘం బీబీనగర్ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బగ్యారి శంకర్ గారి మృతి ఈ ప్రాంత సిపిఎం ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని జమీలాపేట సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ శాఖ కార్యదర్శి బగ్యారి శంకర్ గారి అకాల మృతికి సిపిఎం గ్రామ మండల కమిటీల ఆధ్వర్యంలో కామ్రేడ్ శంకర్ గారి పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ శంకర్ జమీలపేట, రాయరావుపేట, జియాపల్లి గ్రామాలలో సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలకంగా పనిచేసినారని అన్నారు. బీబీనగర్ మండల వ్యాప్తంగా గ్రామ గ్రామనా వ్యవసాయ కూలీలను సమీకరించి కూలి రేట్లు పెంచాలని, రైతుల దగ్గర జీతాలున్న జీతగాల్ల సంఘాలను నిర్మాణం చేసి నెలనెల జీతం పెంచాలని పెద్ద ఎత్తున సిపిఎం మరియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలలో, సమ్మెళల్లో పాల్గొని ముందు పీఠానా ఉండి కూలి రేట్లు పెంపు ఉద్యమంలో ముందుండి పని చేశారని అన్నారు. 1998 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో, జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధన కోసం జరిగిన ఉద్యమాలలో కూడా శంకర్ పాల్గొని పని చేశాడని అన్నారు. తన జీవితాంతం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్ర జెండా సిపిఎం నాయకత్వంలో కార్యకర్తగా, శాఖ కార్యదర్శిగా పనిచేసిన గొప్ప నాయకుడ శంకరని నర్సింహ తెలియజేశారు. వారి మృతి సిపిఎంకు, వ్యవసాయ కార్మిక సంఘానికి తీరని లోటని వారి అకాల మృతికి సిపిఎం జిల్లా కమిటీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి రేసు రామచంద్రారెడ్డి,మండల కమిటీ సభ్యులు ఎరుకలి బిక్షపతి,మండల నాయకులు బండారు శ్రీరాములు,ఎరుకలి ఎల్లయ్య,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పరిష్కారానికి నిధులు మంజూరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 23,(నిజంచెపుతాం) :గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నుంచి మునుగోడు నియోజకవర్గం 57 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ.వీటిలో చండూరు, చండూరు మున్సిపాలిటీ, గట్టుపల్, మర్రిగూడెం, నాంపల్లి, మునుగోడు,మండలాలకు 37 కోట్లు చౌటుప్పల్,నారాయణపురం,మండలాలకు 20 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపందల చర్య



దోషులను కఠినంగా శిక్షించాలి

మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్

వలిగొండ సెప్టెంబరు 23 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం బీమనపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వలిగొండ మండల మాల మహానాడు అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ సోమవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఎన్నో ఒడిదొడుకులకు ఓర్చి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, కుల మతాలకు అతీతంగా సర్వ హక్కులు కల్పించిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం పిరికిపందల చర్య అని అలాంటి దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో హన్మాపురం గ్రామ ప్రజలు ఆందోళన సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 23(నిజం చెపుతాం)

భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామలో గల సర్వే నెంబర్ 28 ప్రభుత్వ భూములు గత మూడు సంవత్సరాల నుండి నిరుపేద కుటుంబాలు ఇంటి నివేశన స్థలాల కోసం ఆందోళన నిర్వహిస్తున్నారు.అట్టి భూమిని కూడా బాధితులు స్వాధీనపరుచుకున్నారు, సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం ప్రజావాణిలో బాధితులు ఆందోళనకు దిగారు ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ నాయకత్వం వహించారు బాధితులు సుమారు 100 మంది ప్లేకార్డులు చేబూని ఇంటి నివేషణ స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ విషయాన్ని గమనించి కలెక్టర్ గారు అక్కడికి చేరుకొని బాధితుల నుండి ఏశాల అశోక్ ద్వారా మెమోరాండం తీసుకున్నారు.కలెక్టర్ గారు జిల్లా సర్వేయర్ ను పిలిపించి సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు బాధితులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇంటి స్థలాలు ఇల్లు ఇప్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ...మూడు సంవత్సరాల నుండి ప్రజలు ఆందోళన చేస్తున్నప్పటికిని ఎలాంటి స్పందన లేకపోవడాన్ని తప్పుపట్టారు. ఇట్టి భూమి ఖాళీగా ఉన్నది ప్రజలు ఇళ్ల స్థలాలు లేనటువంటి వారు హన్మాపురంతో పాటు ఇతర ప్రాంతాల వారు కూడా గుడిసెలు వేసుకున్నారని అన్నారు ప్రభుత్వం ప్రత్యేకంగా దీనికి బడ్జెట్ కేటాయించి 300 మంది నిరు పేదలకు కొత్త ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో నాగపురి యాదగిరి, అబ్బులు శ్యామల, కృష్ణవేణి,శ్రీలత, బాలమణి, రేష్మ రజియా, బేగం వరలక్ష్మి, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నిషేధంపై ర్యాలీలు



మునుగోడు సెప్టెంబర్ 23 (నిజం న్యూస్): ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కొరటికల్ గ్రామాలలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మరాదని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అనంతరం గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛందంగా బెల్ట్ షాపులు మూసివేయాలని .గ్రామంలో పూర్తిగా మద్యం అమ్మకాలను నిషేధించి అందరికీ ఆదర్శంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మాట్లాడుతూ గ్రామాలలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలనేదే ఎమ్మెల్యే లక్ష్యమని ఈ మేరకు ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్, మునుగోడు మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, అంజయ్య, స్వామి, శ్రీను, యాదగిరి, సుధాకర్ రెడ్డి, సైదులు,పాండు, రామలింగయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు...

## ఐలయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన.. తిరుమలేష్



ఐలయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

రాజాపేట, సెప్టెంబర్ 23(నిజంచెపుతాం) కుర్రారం బీఆర్ఎస్ నాయకుడు జూకంటి ఐలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమని,బీఆర్ఎస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని, ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు.సోమవారం రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో పార్థివదేహానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు.ఈకార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్,రాములు నాయక్,మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిళ్ళకుదురు రాజు,జూకంటి బాలస్వామి,గజ్జల రాజు, రేకులపల్లి మల్లారెడ్డి,గుర్రం బాబు,కిషన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి

మాడుగుల పల్లి మండలం సెప్టెంబర్ 23 (నిజం చెప్తా)

మాడుగులపల్లి మండలంలో బొమ్మకల్లు గ్రామానికి చెందిన సుతార్ మేస్త్రి నీరుడు ఆశీర్వాదం అనారోగ్యాలతో మరణించాడు విషయం తెలుసుకున్న



బొమ్మకల్ మాజీ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటానని చెప్పారు ఈ కార్యక్రమంలో పేరు మల్ల పెంటయ్య కేశవైన వెంకన్న కాతోజు శ్రీను కిట్టు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు మార్కెట్ యార్డ్ ను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడుత: చైర్మన్ ఐనాల చైతన్య



తుర్కపల్లి, సెప్టెంబర్ 23(నిజం చెపుతాం) :

ఆలేరు మార్కెట్ యార్డ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని,రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడును అని మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆలేరు మార్కెట్ యార్డ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతానని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల సమస్యలను పరిష్కరించి రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు.తన నియామకానికి సహకరించిన, తన పదవి స్వీకారోత్సవానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నాయకులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పట్టు నాయక్, కూర్చుల జహంగీర్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, నాయకులు వినోద్ నాయక్, సురేష్ నాయక్, పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థలోని సమస్యలు పరిష్కరించాలని- ప్రభుత్వ ప్రతినిధిని కలిసిన లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి ,హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 23,(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవ్యవస్థలో జరుగుతున్నటువంటి అవకతవకలను నిర్మూలించి గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రతినిధి మాజీ మంత్రి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నీ లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి,సీనియర్ హైకోర్టు న్యాయవాది పద్మా రావు వివేక్ వెంకటస్వామి కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హైకోర్టు ప్రముఖ న్యాయవాది నరి స్వామి కురుమ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు,పిపీలు ఏపీపీలు,స్టాండింగ్ కౌన్సిల్స్ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మహాలింగప్ప,వినోద్ కుమార్, గంగాదేవి రవీందర్,బీరయ్య, సామాజిక వేదిక నాయకులు శ్రీరామ్ ఎం,చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి అనేకమంది సీనియర్ జూనియర్ న్యాయవాదులు,పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికై నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో జరిగే సభను విజయవతం చేయాలి



మోటకొండూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్

మోటకొండూరు: సెప్టెంబర్ 23(నిజం చెపుతాం)

రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికై నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ తో హైదరాబాద్ లో జరిగే సభను విజయవతం చేయాలి అని మోటకొండూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికై నేడు 24వ తేదీ నాడు హైదరాబాద్ కు రేషన్ డీలర్లు అందరూ భారీగా తరలి రావాలని కోరారు. నేడు సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిచే హైదరాబాదులోని పటాన్ చెరువు వద్ద జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో రేషన్ డీలర్లతో జరిగే సభకు మండలంలోని ప్రతి ఒక్క రేషన్ డీలర్ రావాలని మోటకొండూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంత్రి నేరుగా మాట్లాడి డీలర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రతి ఒక్క రేషన్ డీలర్ కి 5వేల రూపాయల గౌరవ వేతనం పాటు క్వింటల్ కు 300,రూపాయల కమిషన్ పొందే విధంగా అడుగులు వేయాలని , మరియు ఇతర సమస్యల పరిష్కారానికై, మండలంలోని రేషన్ డీలర్లు, అందరూ మన ఐక్యతను చాటుతూ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా కోరుతున్నానని మండలంలోని రేషన్ డీలర్లు అందరూ హాజరు కావాలని కోరారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు



కాంగ్రెస్ పార్టీ నూతన బాధ్యతలు తీసుకున్న మండలనాయకులు

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 23,(నిజం చెపుతాం):కాంగ్రెస్ పార్టీలో నూతన పదవి బాధ్యతలు తీసుకున్న నారాయణపురం మండల నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,మాట్లాడుతూ పార్టీ బాధ్యతలే కాకుండా మండల సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీను నాయక్, మాజీ ఎంపీపీ,జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,యూత్ నాయకులు రెడ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఎంపీడీవో అధికారులు







- **ఉదయం 11 గంటలకు కూడా కార్యాలయానికి రాని అధికారులు**
- **ఇష్టారాజ్యాంగ విధులకు హాజరవుతున్న ఉద్యోగులు**
- **అధికారుల రాకపోకలపై ప్రజలు అసహనం వ్యక్తం**

రాజపేట,సెప్టెంబర్ 23( నిజంచెపుతాం)

రాజపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయం అధికారులు సమయపాలన పాటించకుండా ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారు. సోమవారం జర్నలిస్ట్ బృందం ఉదయం 10:30 నుండి 11:30 వరకు కార్యాలయం వద్ద ఫోకస్ పెట్టగా గతంలో ప్రజలు చెప్పిన ఫిర్యాదులు నిజమని రుజువయ్యాయి. కార్యాలయ బాస్ అయిన ఎంపీడీవో నాగవేణి 11:30 నిమిషముల వరకు కార్యాలయానికి రాలేదు. వివరాల కోసం ఫోన్ చేయగా స్పందించలేదు. ఎంపీఓ కిషన్ 12 గంటల వరకు కూడా రాలేదు. ఈ విషయంపై ఎంపీడీవో ను వివరణ కోరగా కాల్వపల్లి, నమిల గ్రామాలను సందర్శించినట్లు, ఎంపీఓ టూర్ వివరాలు తెలియదని సమాధానం ఇచ్చారు. జర్నలిస్టుల బృందం కార్యాలయం వద్ద ఉన్న గంటన్నర సమయంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు మహిళలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు పరిష్కారం కోసం సలహా కోసం రాగా అతి ముఖ్యమైన ఎంపీడీవో, ఎంపీవో అధికారులు అందుబాటులో లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ విషయంపై స్పందించాలని కోరారు. గతంలో కూడా ప్రజల నుండి ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పటికీ అట్టి విషయాన్ని ఎంపీడీవో,ఎంపీవో సూపరిండెంట్ ల దృష్టికి జర్నలిస్టుల బృందం తీసుకెళ్లగా ఫలితం లేనట్లుగానేసోమవారం సంఘటన వల్ల అర్థమవుతుంది. ఎంపీడీవో కార్యాలయంలో సమయపాలన పాటించని వివరాలు వీడియోలను జిల్లా కలెక్టర్ డిపిఓ జిల్లా కలెక్టర్ సీసీలకు జర్నలిస్టుల బృందం వాట్సాప్ ద్వారా పంపారు.

## ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పచ్చిమట్ల మాధర్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి



మోటకొండూరు: సెప్టెంబరు 23(నిజం చెపుతాం) ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పచ్చిమట్ల మాధర్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రోజు మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో ఆయన నివాసం వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మదర్ గౌడ్ పూలమాలలు వేసి, సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...సామాన్యుని కుటుంబం లో జన్మించిన మదర్ గౌడ్ దాదాపు 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించినందుకు మార్కెట్ వైస్ చైర్మన్ పదవి వచ్చిందన్నారు. మాదర్ గౌడ్ భవిష్యత్ లో ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మంత్రి నవీన్,పచ్చిమట్ల వెంకటేష్,వెంకన్న లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వార్డు ప్రజలకు మొక్కలను అందజేసిన భువనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 23 నిజం చెపుతాం)

వన మహోత్సవములో భాగంగా సోమవారం రోజు భువనగిరి పట్టణ కేంద్రంలోని 3,4,16 ,17 వార్డులలో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు అర్బన్ కాలనీలో రాయగిరిలోని ఇంటింటికి ఐదు నుండి పది చెట్లు ఇవ్వడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...మన శాసనసభ్యులు భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు భువనగిరిలో రెండు లక్షల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు అర్బన్ కాలనీలో రాయగిరిలో ఇంటింటికి పూల చెట్లు పండ్ల చెట్లు శివ చెట్టు ఇవ్వడం జరుగుతుంది. ప్రజలందరూ కూడా ప్రతి ఇంట్లో మల్లె చెట్టు గులాబీ చెట్టు మందారం చెట్టు తులసి చెట్టు నందివర్ధనం పారిజాతం జామ నిమ్మ ఉసిరి మామిడి చింత ఇంకా ఇతర షో చెట్లను ప్రజలకు ఇష్టమొచ్చిన చెట్లను వారు ఏది అడిగితే అది ఇవ్వడం జరిగింది కూడా తమ ఇండ్ల పరిసర ప్రాంతాలలో పెట్టుకొని వాటిని పెంచే ప్రజలు వాటి నుండి పూలను పనులను పండ్లను పొందాల్సిందిగా కోరుచున్నాము చెట్లు తీసుకున్న ప్రతి మహిళ కూడా అటు చెట్లను నాటి నీరు పోసి పెంచాలని కూడా కోరుతున్నాను భువనగిరి పట్టణంలో వనమావత్వంలో భాగంగా రెండు లక్షల పెంచాలని ఉద్దేశంతోటి ప్రతి వార్డుకు మూడు వేల చెట్లను ఇవ్వడం జరుగుతుందని కాబట్టి ప్రజలు ఇట్టి చెట్లను తీసుకొని సద్వినియోగపరుచుకోవాలని బోనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ కదారి ఉమా దేవి వినోద్ కుమార్,నాలుగో వార్డు కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెర్ల యాదగిరి,ఎండి.పసియుద్దీన్ రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ,విజయడైరీలను ప్రజాప్రభుత్వం కాపాడుతుంది..ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట,సెప్టెంబర్23 (నిజంచెపుతాం)**

మదర్ డైయిరీ,విజయ్ డైయిరీ ని కాపాడుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు బోనస్ ఇస్తానని చెప్పి పది సంవత్సరాలుగా విజయడైయిరీ ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.రైతులకు సంబంధించిన డైయిరీలకు 100లకోట్ల బకాయిలు పడ్డాయన్నారు.విజయ,మదర్ డైయిరీలను నిర్వీర్యం చేసి తన స్వాంత కంపెనీలతో నకిలీ పాలతో ఆస్పత్రిలకు,హాస్టల్స్ కి పంపిణీ చేశారన్నారు.మదర్ డైయిరీ,విజయ డైయిరీ కాపాడుకుంటామని.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీఇవ్వటంజరిగిందన్నరూ.తెలంగాణ లో రైతులకు చెల్లించాల్సిన4 రూపాయల బోనస్ ఇస్తూ.రైతులకు పెద్దపీట వేస్తామన్నారు.టెండర్ల ధ్వార ఆస్పత్రిలకు,హాస్టల్స్ కు పాలను సరఫరా చేస్తామన్నారు,గత పదేళ్లలో డెయిరీల్లో బీఆర్ఎస్ నాయకులు పంది కొక్కుల్లా మెక్కారని,డెయిరీలపై జరిగిన అవినీతిపై విచారణ చెపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మథర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

## క్రీడల పోటీలు మానసిక శారీరిక ఆరోగ్యాన్ని కాపాడతాయి...




తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 23 కాన్స్టెన్సీ ఇంచార్జ్ (నిజం చెప్తాం న్యూస్ )

నాగార్జున ప్రభుత్వ కళాశాల మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు యన్ యస్ యస్ ఆధ్వర్యంలో జరిగిన నల్లగొండ జిల్లా స్థాయి 5%ని% మారథాన్ పోటీలను ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ పచ్చ జెండా ఊపిరి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డా. మద్దిలేటి పసుపుల మాట్లాడుతూ మారథన్ పోటీలు విద్యార్థుల్లో పోటీ తాత్వాన్ని పెంచుతాయని అన్నారు. క్రీడా పోటీలవల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. పోటీలో ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకున్న ధనుష్ కు రూ. 1000, రెండవ బహుమతి గెల్చుకున్న రవీందర్ కు రూ. 750, మూడవ బహుమతి గెల్చుకున్న రాకేష్ కు రూ. 500 నగదు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి విజేత ను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించస్తామని నల్లగొండ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్ట్ మేనేజర్ డా. సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా పరంగి రవి కుమార్, డా సురేష్ బాబు ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డా. ప్రసన్న కుమార్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.నాగరాజు, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యమ్ వెంకటరెడ్డి, యన్ కోటయ్య, అనిల్ కుమార్ బొజ్జ, యమ్ సావిత్రి, తెలుగు శాఖాధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది శివ కుమార్, ప్రేమనాథ్, తిరుమల చారి, జయకుమార్ బోధన మరియు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబీసీ మండల చైర్మన్ గణం అంజయ్య

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 23,(నిజంచెపుతాం): గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నుంచి మునుగోడు నియోజకవర్గం 57 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబీసీ మండల చైర్మన్ గణం అంజయ్య. వీటిలో చండూరు, చండూరు మున్సిపాలిటీ, గట్టుపల్,మర్రిగూడెం,నాంపల్లి, మునుగోడు, మండలాలకు 37 కోట్లు చౌటుప్పల్,నారాయణపురం,మండలాలకు 20 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.పార్టీ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## 28వ వార్డులో వర్ష నష్టం భాదితులకు నష్టపరిహార చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ సెప్టెంబర్ 23 (నిజం న్యూస్)

గత నెల కురిసిన భారీ వర్షాల వల్ల 28వ వార్డులో పలువురు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఇందుకు సంబంధించిన నష్టపరిహారాన్ని చెక్కుల రూపంలో అందజేసిన వార్డు కౌన్సిలర్ సాదేఖ బేగం ఖాదర్ బాయ్, బాధిత కుటుంబాలకు సాయం అందించారు.అక్బర్ భాష గారి ఇల్లు వర్షం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ఖాదర్ బాయ్ గారు మున్సిపల్ చైర్మన్ భార్గవ్ కు వివరించడంతో, ఆయన మున్సిపల్ కమిషనర్ మరియు ఎం ఆర్ ఓ గారికి విషయాన్ని తెలియజేశారు. వారు వెంటనే స్పందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పంచనామ నివేదికను కలెక్టర్ గారికి పంపించగా, అధికారుల సమీక్ష తర్వాత అక్బర్ భాష గారికి ?16,500 విలువైన చెక్కును అందించారు.

## రాజపేటలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



రాజాపేట,సెప్టెంబర్ 23( నిజంచెపుతాం)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా యజ్ఞం పక్షోత్సవంలో భాగంగా సోమవారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ కూడలి నుండి రామకృష్ణ సాయి మందిరం వరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగింది. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు,ఎస్టి మోర్చా నాయకులు భూక్య శ్రీనివాస్,ఓబీసీ నాయకులు మండల సభ్యత్వం ప్రముఖ దాచేపల్లి శ్రీనివాస్, కాసోజు సంపత్, శంకర్,బిర్రు సురేష్,పొన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్ర తరహాలో బీసీల ఉద్యమం



- **బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలి**
- **బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ సెప్టెంబర్ 23 (నిజం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీల కులగనన చేస్తా అని మాట ఇచ్చి ఇప్పటికీ కులగణన పూర్తిస్థాయిలో చేయకపోవడానికి గల కారణాలు ఏంటి అని ఆయన అన్నారు రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి బీసీల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లపై నేటికీ పూర్తి స్పష్టత ఇవ్వకపోవడం బీసీలను కించపరచడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలకు స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు కౌన్సిలర్ పదవులకే ఇంత అణిచివేత గురి చేస్తున్నప్పటికీ కూడా బీసీలందరూ ఆలోచన చేసి అగ్రవర్ణాల పార్టీల చేరువ నుండి బయటకి వచ్చి బీసీ సమస్యలపై పోరాటాలు చేయాలని ఆయన అన్నారు రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ లందరూ ఒక్కటిగా ముందుకు వచ్చిన రోజే బీసీల అభ్యున్నతకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో బీసీల పక్షాన బిజెపితో యుద్ధం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ బీసీలను అణచివేత ధోరణికి గురిచేస్తుంది అని ఆయన అన్నారు బీసీలను బిచ్చగాళ్ళుగా చూస్తున్నటువంటి కొంతమంది అగ్రవర్ణ నాయకులకు త్వరలోనే బీసీలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు రానున్నది బీసీల రాజ్యమే అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ... బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ, బీసీ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి మహేశ్వరపు నరేష్, హరిగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వెళ్లే దారిలో మూడు రక్షణ లేని విద్యుత్ నియంత్రి క కేంద్రాలు



పెన్ పహాడ్ సెప్టెంబర్ 23 నిజం చెపుతాం:

పాఠశాలకు వెళ్లే దారిలో 100 మీటర్ల వ్యవధిలో సీసీ రోడ్డుకు ఇరువైపులా మూడు రక్షణ లేని విద్యుత్ నియంత్రికరణ కేంద్రాలు ఏర్పాటు చేసినారు మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు వెళ్లే సిసి రోడ్డున మూడు నియంత్రికరణ విద్యుత్తు కేంద్రాలను రక్షణ లేకుండా రోడ్డుకు అతి సమీపంలో విద్యుత్తు ఎర్త్ వైర్లు ఉన్నాయి నిత్యం ఈ రోడ్డున గ్రామంలో నుండి విద్యార్థులు విద్యార్థినీలు నిత్యం పాఠశాలకు వెళుతూ ఉంటారు గ్రామములోని ప్రజలు బస్సు ప్రయాణం చేయుటకు ఆర్ అండ్ బి రోడ్డుకు వెళ్తూ ఉంటారు రక్షణ లేని విద్యుత్తు కేంద్రాలకు ఎర్త్ వైర్లకు తెలిసి తెలియక విద్యార్థులు తగిలితే పొరపాటున పట్టుకుంటే పెద్ద పెను ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు విద్యుత్ అధికారులు విద్యుత్ నియంత్రి కరణ కేంద్రాలు కు రక్షణ కల్పించి ఎర్త్ వైర్లకు సీసీ రోడ్డుకు దూరంలో ఏర్పాటు చేయాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులను కోరుకుంటున్నారు

# తుంగతుర్తిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి

ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి సెప్టెంబర్ 23 నిజం చెపుతాం

తుంగతుర్తి లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు రుద్రమ్మ చెరువు రిజర్వాయర్ గా డిగ్రీ కాలేజ్ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 40 చెక్కులు తిరుమలగిరి క్యాంపు కార్యాలయంలో 24 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హారు హామీలను నెరవేర్చామని, ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణమాఫీ చేశామని చెప్పారు. సన్న రకాలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానన్న గొప్ప మనసున్న రైతుబిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేతిరెడ్డి కాల్వ మరమ్మత్తులకు సుమారు రూ.13 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, సిడిపిఓ శ్రీజ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజ్ నరేష్, రేతినేని శ్రీనివాసరావు, పెండెం రాంమ్మూర్తి,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, రుద్ర రామచంద్రు,పెద్దబోయిన అజయ్, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్ డీలర్ల సమస్యల పరిష్కారాన్ని కృషి



డివిజన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు పూసపల్లి యాదగిరి

తుంగతుర్తి సెప్టెంబర్ 23 నిజం చెపుతాం

సీడ్స్ పెస్టిసైడ్ అండ్ ఫెర్టిలైజర్ డీలర్ల మండల కమిటీని సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తుంగతుర్తి డివిజన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పూసపెల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల సమస్యను పరిష్కరించడం కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీ లో గౌరవ అధ్యక్షులుగా మేనేని మాధవరావు. అధ్యక్షులుగా నిమ్మల వేణుమాధవ్ ప్రధాన కార్యదర్శిగా బొల్లం సైదులు యాదవ్ కోశాధికారిగా ఆకుతోట సోమన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో డీలర్లు బండారు నాగన్న. సామా వెంకటేశ్వర్లు. బోయిని కొమరయ్య. మడి పెద్ది గణేష్. లింగయ్య. వెంకటేష్. సత్యనారాయణ. బయ్య బద్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం తూముల సురేష్ రావు



పెన్ పహాడ్ సెప్టెంబర్ 23 నిజం చెబుతాం:

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. రైతులకు పెద్దపీట వేస్తుందని రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు సోమవారం మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుంటుందని ఇప్పటివరకు రైతు ఖాతాలో ?7650 కోట్లు జమ చేశారని రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలను కూడా మాఫీ చేస్తారని మండలంలో 29 గ్రామపంచాయతీలలో ఉన్న సమస్యలను త్వరగా పెద్దల సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు కాంగ్రెస్ పార్టీ చేయబోతుందని సమస్యల గురించి మాజీ మంత్రి సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి అన్ని సమస్యలు తెలుసునని త్వరగా పరిష్కరిస్తారని ఆయన అన్నారు రైతు బాగుంటే దేశం బాగుంటుందని గ్రామాలు బాగుంటాయని అన్నారు గృహలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఇస్తున్నారని మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు ఆరు గ్యారెంటీలలో అన్నిటిని కాంగ్రెస్ అమలు చేసి ప్రతిపక్షాలకు చూపిస్తుందని ఆయన అన్నారు.

# కోదాడ లో స్పార్క్ కేఫ్ ప్రారంభం

యువత స్వయం ఉపాధిలో రాణించాలి

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.



కోదాడ, సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం)

కోదాడ ప్రజలకు అందుబాటులో స్పార్క్ కేఫ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడలోని గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్క్ కేఫ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉన్నత తమకున్న నైపుణ్యాన్ని ఉపయోగించి వ్యాపారంలో రాణించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. నమ్మకమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులు గౌస్, రహీం, కరీం లకు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బషీర్ భాయ్, స్థానిక కౌన్సిలర్ కోటిరెడ్డి, బాగ్దాద్, భాజాన్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి



లేనియెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

సిపిఎం శాఖ మహాసభలలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 23 నిజం చెబుతాం:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం 9వ వార్డులో జరిగిన సిపిఎం శాఖ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకపోవడం వేదాలు వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనని ఆరోపించారు.రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఇందిరమ్మ పథకం కిందఇల్లు నిర్మిస్తామని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని మాయమాటలు చెప్పారు తప్ప ఏ ఒక్క కుటుంబానికి ఇల్లు కట్టించలేదన్నారు.ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు వెంటనే పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు. వృద్ధులు,వితంతువులు,వికలాంగులు,ఒంటరి మహిళలు కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు అని అన్నారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. ఈ మహాసభకు పిట్టల రాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ నాయకురాలు శశిరేఖ, భాగ్యమ్మ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి ఆర్థిక సాయం -ఆరాధ్య ఫౌండేషన్



మునగాల గణపవరం న్యూస్ సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం)

పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి అండగా నిలిచిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్.

పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తులో విద్య వైద్యం ఖర్చులు భరిస్తానన్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్,

సూర్యాపేట జిల్లా మునగాల మండలం గణపవరం గ్రామానికి పగిళ్ల మహేశ్వరి చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయి, తమ్ముడు నానమ్మతో సహా అనాథగా మిగిలింది. ఆమె బుధవారం నాడు సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో అనారోగ్య సమస్యలతో మృతి చెందింది. వివిధ పత్రికలలో ప్రచురించిన కథనానికి స్పందించి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ పగిళ్ల మహేశ్వరి ఐదో రోజు కార్యక్రమం సందర్భంగా మహేశ్వరి చిత్రపటానికి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ బాబు పగిళ్ల సాయి భార్గవ్ రెండో భార్య చనిపోవడంతో ఆమె కొడుకు కొడుకు నంద కిషోర్ చదువులకు అయ్యే ఖర్చు భరిస్తానని అలాగే ఆ కుటుంబానికి భరోసాగా ఉండి వైద్య ఖర్చులు కూడా భరిస్తానని ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఆరాధ్య ఫౌండేషన్ సేవలు సూర్యపేట జిల్లా వ్యాప్తంగా యువత బిసి సంఘాల సహకారంతో జిల్లా వ్యాప్తంగా పేద కుటుంబాలను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సహాయం ఫౌండేషన్ చైర్మన్ పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ తాను పుట్టిన తుంగతుర్తి నియోజకవర్గంలో పేద ప్రజల రుణం తీర్చుకోవడానికి తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ పేద ప్రజల కష్టాలను తీర్చడం కొరకు ఆరాధ్య ఫౌండేషన్ను స్థాపించి తుంగతుర్తి నియోజకవర్గం లో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుని వారి జీవితంలో వెలుగులు నింపారని అలాగే పేద కుటుంబాలకు విద్య వైద్యం చేయించారని కొనియాడారు. గొప్ప మనస్సుతో పేద అనాథ కుటుంబాన్ని ఆదుకున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ రాజును బిసి సంఘ నాయకులు యువకులు అభినందించారు. అనంతరం రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఆ పేద అనాథ కుటుంబానికి ఎంతలా సాయం అందుతుందంటే పత్రికా విలేకరుల అక్షర రూపమే కారణమని వారు పెద్ద మనసుతో కన్నీటి గాథలను రాస్తే దాతలు ముందుకు వచ్చారని పత్రికా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరి కుటుంబానికి పార్థు హాస్పిటల్ ఎం డి డాక్టర్ యారా పార్థసారథి 5000 రూపాయలు, మన్నెం నిరంజన్ రెడ్డి గవర్నమెంట్ టీచర్ నడిగూడెం వారికి మరియు పెద్ద మనసుతో సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యువకులు మాజీ వార్డ్ మెంబర్ పగిళ్ల సైదులు శతకోటి వీరయ్య చెవిరాల మణికంఠ తంగెళ్ల వినోద్, నరేష్,తంగెళ్ల అంజయ్య పగిళ్ల శ్రీను కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# షీ టీమ్స్ కళాబృందం అవగాహన సదస్సు



కోదాడ, సెప్టెంబర్ 23(నిజం చెపుతాం)

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఎస్సై నీలిమ పట్టణం లోని సిద్ధార్థ డిగ్రీ కళాశాల లో సైబర్ నేరాలపైన గంజాయి డ్రగ్స్ పదార్థాలపై పోలీసు కళాభృందంచే విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్అధ్వర్యంలో షీ టీమ్స్ వారిచే సైబర్ నేరాల గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో స్కూల్లో కళాశాలలో వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు. బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు.ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు.వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దనిచెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు.మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు.అదేవిధంగా

టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు కాలేజీ ప్రిన్సిపల్ రాణి, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, భరోసా సెంటర్ మౌనిక, శృతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఇకనుండి రైతులకు విద్యుత్ సమస్య లేకుండా నిరంతరం విద్యుత్



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 23 నిజం చెబుతాం:

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో 33/11 కె. వి సబ్ స్టేషన్ లో ఓవర్ లోడ్ వలన 5 ఎం ఏ ట్రాన్స్ఫార్మర్ను మార్చి 8 ఎంఏ నూతన ట్రాన్స్ఫార్మర్ అమ్మర్చడం వలన రైతులకు నిరంతరంగా విద్యుత్తు అందించవచ్చు అని అన్నారం, నారాయణగుడెం, నాగుల పహాడ్, పొట్లపాడు ,అనంతారం, దోసపాడు ఈ గ్రామాలకు ఇప్పటినుండి నిరంతరంగా విద్యుత్తు అందిస్తామని విద్యుత్ అధికారులు తెలిపినారు.

# నిలువ ఉంచిన పి డి ఎస్ బియ్యం పట్టివేత



పెన్ పహాడ్ సెప్టెంబర్ 23 నిజం చెబుతాం:

నాగులపాటి అన్నార%శీ% గ్రామానికి చెందిన పిండిపోలు పర్వతాలు తండ్రి పుల్లయ్య అను అతను మిర్యాల గూడెం నివాసం ఉంటున్నాడు నిన్నటి రోజు సాయంత్రం 6 గంటలకు అన్నారం గ్రామానికి చెందిన నకిరేకంటి బిక్షం ఇంటి వద్దకు వచ్చి కొన్ని బియ్యము మీ ఇంట్లో వేసుకొని మరుసటి రోజు తీసుకుని వెళ్తానని చెప్పగా అందుకు నకిరేకంటి బిక్షం ఒప్పుకున్నాడు. అదేరోజు రాత్రి సమయంలో పిండిపోలు పర్వతాలు 24 బస్తాల పిడిఎస్ రైస్ ను తీసుకుని వచ్చి నకరికంటి బిక్షం ఇంటి ముందు గల రేకుల షెడ్డులో దాచి ఉంచగా సోమవారం రోజు ఉదయం సుమారు 9 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై పెరిక రవీందర్ పెన్ పహాడ్ అట్టి 24 బస్తాలు మొత్తం తొమ్మిది క్వింటాల పిడిఎస్ రైస్ పట్టుబడి చేసినాడు . నకిరేకంటి భిక్షానికి అవి పిడిఎస్ బియ్యం అని తెలియకపోవడం తో అయోమయానికి గురి అయినా డు తెలియక మోసపోయానని తెలిపినాడు విచారణ చేసి పిండిపూలు పర్వతాలు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపినారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రంగంపేటలో ఏపీఎస్ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ ప్రారంభించిన ప్రో.నాగేంద్ర



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 23 : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, మండల కేంద్రమైన రంగంపేట దేవి గుడి సెంటర్ నందు ఏపీఎస్ఆర్టీసీ పార్సెల్ సర్వీస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లుగా ప్రోప్రైటర్ నాగేంద్ర తెలియచేశారు. రాష్ట్రాలలో మారుమూల గ్రామాలకు ఎక్కడికైనా ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా పార్సిల్ సేవలను పంపే అవకాశం కలదని, ఈ అవకాశాన్ని వినియోగదారులు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు ఆన్లైన్ టికెట్ రిజర్వేషన్ కూడా కలదని ఆయన తెలిపారు. 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో అతి తక్కువ ధరలకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా మీ వస్తువులు సురక్షితంగా భద్రంగా అందజేసే బాధ్యత ఆర్టీసీ విభాగానికి ఉన్నదని నాగేంద్ర పేర్కొన్నారు. వినియోగదారులు 8919529276,8179744360 ఫోన్ నెంబర్ నందు సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## గిన్నిస్ బుక్ లో మెగాస్టార్ చిరంజీవికి స్థానం దక్కడం గర్వించదగ్గ విషయం





రెడ్డి అప్పలనాయుడు

ఏలూరు సెప్టెంబర్ 23 ( నిజం పత్రిక ప్రతినిధి) :భారతదేశ చలనచిత్ర పరిశ్రమలో డాన్సుల విభాగంలో ప్రపంచ రికార్డును సాధించిన తొలి నటుడు పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి గారు దేశం గర్వించదగ్గ మహానటుడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. డాన్సుల విభాగంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చిరంజీవి గారికి స్థానం దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.తన 156 సినిమాల్లో డాన్సులతో అందరిని అలరించిన ఒకే ఒక్క నటుడు చిరంజీవి అని కొనియాడారు.. దక్షిణ భారతదేశంలో చిరంజీవి సాధించిన రికార్డులు, పొందిన అవార్డులు మరే ఇతర నటుడు సాధించలేదని, అవార్డులతో పాటు రఘుపతి వెంకయ్య నాయుడు, పద్మభూషణ్, పద్మ విభూషణ్ వంటి పురస్కారాలు చిరంజీవి వెతుక్కుంటూ వచ్చాయన్నారు. తెలుగుజాతికి దొరికిన ఆణిముత్యం నటుడు చిరంజీవని ఆయనకు ప్రజల ఆశీస్సులు భగవంతుని ఆశీర్వాదాలు సదా ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు.డాన్స్ అంటే నాటికీ నేటికీ ముమ్మాటికి మెగాస్టార్ చిరంజీవి గారేనని ,తెలుగు సినీ కళామతల్లికి సేవలు అందించడమే కాకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కోట్లాదిమంది అభిమానుల ఆరాధ్య దైవం మెగాస్టార్ చిరంజీవి గారికి ఈ ఘనత దక్కడం మెగా అభిమానులుగా మాకు ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలియజేశారు.

## సఫాయి కార్మికులకు సురక్ష మెగా శిభిరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కారం



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 23: సఫాయి కార్మిక మిత్రులకు, మిత్ర సురక్షా శిబిరం" (మెగా మెడికల్ క్యాంపు) ను అనపర్తి శ్రీ రామిరెడ్డి మంగయమ్మ కళావేదిక వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినోత్సవం పురస్కరించుకొని "స్వచ్ఛతాహి సేవా" కార్యక్రమంలో భాగంగా అనపర్తి నియోజకవర్గంలో శానిటేషన్ వర్కర్స్ మరియు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు " సఫాయి మిత్ర సురక్షా శిబిరం" (మెగా మెడికల్ క్యాంపు) నుఅనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సంబంధించిన డాక్టర్స్ తో, శానిటేషన్ వర్కర్స్ కు సంభందించిన ఆరోగ్య వైద్యసేవలను రోగులకు అందించి, వారిని కంటికి రెప్పలా చూసుకొన్న సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు వారిని సాలువాలతో, పూలమాలాలతో శానిటేషన్ సిబ్బందిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ %చీణాూ% నాయకులు, అనపర్తి మండలం %చీణాూ% నాయకులు,అనపర్తి టౌన్ %చీణాూ% నాయకులు, కార్యకర్తలు, అధికారులు,డాక్టర్స్,పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు సందర్బంగా కాకినాడలో 4లక్షల 36వేల మందికి గణపతి అన్నప్రసాదాలు

కాకినాడ నగర గణేశ ఉత్సవ సమితి



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 23: కాకినాడ నగరంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పూర్తయిన సందర్భంగా వాడ వాడలా గత వారం రోజుల నుండి పెద్ద ఎత్తున గణపతి నవరాత్రులు సందర్భంగా అన్నదానాలు జరుగుతున్నాయని, పౌర సంక్షేమసంఘం కార్యదర్శి దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. సోమవారం నాడు సూర్యారావు పేట దంటు వారి వీధి, కొత్త పేట మార్కెట్ కామేశ్వరీ నగర్, అయోద్యనగర్, మదర్ థెరిస్సా సెంటర్, రామారావు పేట, అన్నమ్మ ఘాటీ, శ్రీరామ్ నగర్ శంతనపురి కాలనీ, మూడుగుళ్ల సెంటర్, శశికాంత్ నగర్, గొల్లపేట వేంకటేశ్వర కాలనీ, రెల్లిపేట రణదీప్ నగర్ ప్రాంతాల్లో అన్నదానాలు జరి గాయని ఆయన పేర్కొన్నారు. వీరికి నగర గణేశ ఉత్సవ సమితి అభినందన పత్రాలను సమితి గౌరవ అధ్యక్షు లు దూసర్లపూడి రమణరాజు అందజేశారు. ఆధ్యాత్మిక సామాజిక సేవల్లో ఉత్సవ కమిటీలు నిమగ్నం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## తిరుపతి లడ్డును అపవిత్రం చేసిన దోషులను శిక్షించాలి



అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 23: గడచిన ఐదేళ్ళుగా జగన్ పాలనలో తిరుమల ప్రసాదం లడ్డులో జంతు అవశేషాలు కలిసిన కల్తీ నెయ్యి వాడుతున్న విషయం వెలుగులోకి రావడంతో నేడు అనపర్తిలో హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిరసన ర్యాలీ సోమవారం చేపట్టారు. అనపర్తి శ్రీ రామిరెడ్డి మంగయమ్మ కళావేదిక వద్ద ఉన్న రామ స్తూపం - మహాత్మా గాంధీ విగ్రహం - దేవి చౌక్ సెంటర్ వరకు పాదయాత్ర చేసి రోడ్ పై బైఠాయించి జగన్మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసనను ఆయన వ్యక్తం చేసారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రపంచమంతా కలియుగ వైకుంఠంగా భావించే తిరుమల తిరుపతిని గత జగన్ ప్రభుత్వం అపవిత్రం చేసిందని, గడచిన ఐదేళ్ళ నుండి తిరుమల వెళ్ళిన భక్తులంతా అక్కడ జరుగుతున్న వ్యవహారాలపై అసంతృప్తిని వ్యక్తం చేయడం, పవిత్రత విషయంలో అపచారం జరుగుతుందంటూ ఆందోళన వ్యక్తం చేయడం చూసాం కానీ, పరమ పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదం లడ్డూ విషయంలో కూడా జగన్ ప్రభుత్వం 532 కోట్ల రూపాయిలు కైంకర్యం చేయడం తాజాగా వెలుగులోకి రావడం విస్మయం గొలుపుతుందని నల్లమిల్లి పేర్కొన్నారు. మహాప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో గొడ్డు మాంసం, పంది మాంసం అవశేషాలు ఉన్నాయని తేలడంతో దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, దీనికి భాధ్యులైన వారందరినీ శిక్షించాలని దేశవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కోరుతున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. తిరుపతి లడ్డు పై సాక్షాత్తూ రాహుల్ గాంధీ స్పందించారని, కేంద్రప్రభుత్వం తగు విచారణ చేయించమని ముఖ్యమంత్రి గారిని కోరిందని అనపర్తి బీజేపీ ఉమ్మడి కూటమి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి వివరించారు. కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరుడికి అపవిత్రం చేయడం దారుణమని, ఉమ్మడి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొంటూ నాడు అన్న %చీ=% వారి దగ్గర నుండి ప్రతీ ముఖ్యమంత్రి తిరుమల పవిత్రతని కాపాడటం కోసం పాటుపడ్డారన్నారు. ఇద్దరే ఇద్దరు తిరుమల పవిత్రతకి భంగం తెచ్చారు. ఒకరు ఏడు కొండలు కాదు రెండే కొండలు అంటే మరొకరు లడ్డూలో జంతు అవశేషాలు పెట్టించారని నల్లమిల్లి విమర్శలు గుప్పించారు. తిరుపతి తిరుమలలో ప్రసాదం విషయంలో ప్రక్షాళన చేస్తూ,ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామని, తిరుమలతో బాటుగా గడచిన ఐదేళు ళ్గా రాష్ట్రంలో అన్ని దేవాలయాలలో జరిగిన సంఘటనలపై కూడా విచారణ జరిపించండి దేవాలయాల పవిత్రతని కాపాడండి అంటూ బీజేపీ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పాత్రికేయ ముఖంగా విజ్ఞప్తి చేశారు. దేవాలయాలలో జరిగిన సంఘటనలపై కూడా విచారణ జరిపించండి దేవాలయాల పవిత్రతని కాపాడండిలి

## ముంపులో కాకినాడ నగర పాలక సంస్థ

- నవంబర్ డిసెంబర్ లో వచ్చే ముంపు నివారణకు యాక్షన్ ప్లాన్ కార్పొరేషన్ చేపట్టాలి..
- ఎమ్మెల్యేలు ఎంపి స్పెషల్ ఆఫీసర్ సమీక్ష నిర్వహించాలి



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 23: కాకినాడ నగరంలో చినుకు పడితే రోడ్లు జలదిగ్బంధనం కావడానికి గల ప్రధాన కారణాలను గుర్తించ డంలో నగర పాలక సంస్థ శ్రద్ధ చేయడం లేదని పౌరసంక్షేమ సంఘం కార్యదర్శి దూసర్లపూడి వెంకటరమణ పేర్కొన్నారు . ఆటు పోటు సమయంలో సముద్ర మట్టం నీరు సాకు చెబుతూ కాల క్షేపం చేసే కార్పోరేషన్ యంత్రాంగం మురుగు కాలువల నీరు ప్రవాహం జరిగే ప్రణాళిక లేకుండా నిధుల దుర్వి నియోగం పనులు ఎక్కువగా చేస్తున్న దన్నారు. కమీషనర్లు ఎంత మంది మారినా కాకినాడ ముంపు విముక్తి కలగడం లేదన్నారు. టు టౌన్ బ్రిడ్జి జంక్షన్ మెయిన్ రోడ్ లోని ఆర్ అండ్ బి క్రాస్ కల్వర్టు పునః నిర్మాణం చేసి వెడల్పు చేయక పోవడం వలన పలు ప్రాంతాల వీధులు మునిగిపోతున్న దుస్థితి వుందన్నారు. కొత్త పేట మార్కెట్ వద్ద ఓవర్ బ్రిడ్జి దిగువన రోడ్ సెంటర్ మేజర్ డ్రైన్ నిర్మించి రేచర్ల పేట రైల్వే డ్రైన్ కి అను సంధానం చేస్తే, ముంపు కొలను బెడద ఉండ దన్నారు. రైల్వే ట్రాక్ దిగువ వున్న కల్వర్ట లు ఇరుకుగా వుండడం వలన వెడల్పు చేయించాల్సిన అవసరం వుందన్నారు. చీడీల పోర కాలువ ప్రక్షాళన జరగడం లేదన్నారు. పిడబ్ల్యూడి కాలువల పునరుద్ధరణ చేయడం లేదన్నారు. ఇంద్రపాలెం లాకుల నుండి ఏటి మోగ ఎర్రరోడ్ వరకు కుంచించుకుపోయిన ఉప్పుటేరు వెడల్పు పనికి పనులు చేపట్టడం లేదన్నారు. ఎత్తు పల్లాల ప్రకారం మురుగు పారే డ్రెయిన్లు వీధి జంక్షన్ల కల్వర్టులు మెయిన్ రోడ్ ప్లాట్ ఫారం తూములు పునః నిర్మించడం లేదన్నారు. ప్రధానంగా పూడికలు తీయించడం లేదని తీసిన సిల్ట్ ను తరలించడం లేదని ఫలితంగా వర్షం ముంపులో అపారి శుద్ధ్య మురుగు నీరు ఇండ్లల్లోకి చేరి అనారో గ్యాలు కలిగిస్తున్నాయన్నారు. కార్పోరేషన్ స్పెషల్ ఆఫీసర్ పరిపా లనలో గత రెండేళ్లుగా ఎటువంటి సమీక్ష జరగ లేదన్నారు. రానున్న నవంబర్ డిసెంబర్ నెలల్లో అస్సాం మున్నగు ఎగువ పై గోదావరి నుండి వచ్చే వరదలకు గతంలో 2021తరహాలో నగరానికి ముంపు పొంచి వుందన్నారు. సామర్ల కోట కెనాల్ గుర్రపు డెక్కతో డెబ్రిస్ తో నిండి వుందన్నారు. అక్రమ వంతెనలు అను మతిలేని మేడ లైను బ్రిడ్జి దారుణ ఆక్రమణలు కారణంగా ఉప్పు టేరు కెనాల్స్ రెండు వైపులా వరద నీరు సముద్రానికి పారని దుస్థితిని ఆయన పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం మీన మేషాలు లెక్కబెడుతూ ప్రభుత్వానికి లేఖ వ్రాసామని కాలయాపన చేయడం ముదావహం కాదన్నారు. స్థానిక పాలక వర్గం లేనందున ముంపుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల న్నారు. యాక్షన్ ప్లాన్ నిర్వహణకు సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే ఎంపీ స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన ప్రభుత్వ శాఖలతో సమీక్ష చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్షం మురుగు ముంపు వలన డ్రైనేజీ బురద సందుల్లోని రోడ్డు వాకిళ్ళల్లో నిలిచిపోయి దుర్గంధం వ్యాపిస్తున్న దుస్థితి ఎక్కువయ్యిం దన్నారు.

## టిడిపి నాయకుడు జోగి రాజేంద్ర జన్మదిన వేడుకలు నిర్వహించిన కౌడికి మధు



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్23:

అనంతపురం పట్టణ టిడిపి నాయకుడు జోగి రాజేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్డు, పాలు,బిస్కెట్లు పంపిణీ చేశారు. గోశాలలో ఆవులకు ఒకరోజు మేతగా రూ 10,000 సరిపడ్డ గడ్డి, ఆకు కూరలు, టమాటాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌడికి మధు, చిత్ర నాగరాజు, దాసరి అరుణ్ మరియు 21వ డివిజన్ టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఘోర ప్రమాదం... మృతులు వీరే!

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 23:

అనంతపురం నగరం నేషనల్ పార్క్ సమీపంలో సోమవారం టమోటా లోడ్ లో వెళు న్న ఐచర్ వాహనం అదుపుతప్పి బైక్ పై పడింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు గుత్తి అబ్బే దొడ్డి గ్రామానికి చెందిన దంపతులు హనుమంత రెడ్డి రంగమ్మ గా పోలీసులు గుర్తించారు. వారు అనంతపురంలో ఉంటున్న తమ కూతుర్లను చూసి తిరిగి వస్తుండగా. ఈ ఘటన ప్రమాదం జరిగింది.భార్యాభర్తల మృతి స్థానికంగా విషాదం నింపింది.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 23:

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సోమవారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నామన్నారు. సమస్యలు విని సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

## చిరుద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణం - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



పార్వతీపురం సెప్టెంబరు 23(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతిపురం నియోజకవర్గ కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయంలో నేడు నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పార్వతీపురం మండలం ప్రజా ప్రతినిదులు, నాయకులు, బాధితులతో కలిసి పాల్గొని నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలలో చిరుద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వి.ఓ.ఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలను వేధిస్తూ వారిని అక్రమంగా తొలగించేందుకు అధికారులు సహితం సహకరించడం చాలా బాధాకరమైన విషయం అని తెలుపుతూ తక్షణం ఈ అక్రమ తొలగింపు చర్యలను ఆపాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు అందచేయడం జరిగినది. ఈ చర్యలను ఇక్కడితో ఆపకుంటే భవిష్యత్లో జరగబోయే పరిణామాలకు అధికారులు కారకులు కాకూడదు అని జిల్లా కలెక్టర్ కి మాజీ ఎమ్మెల్యే తెలియచేస్తూ భాదితులు తరుపున పోరాటానికి సహితం వెనుకాడబోమని ఆయన తెలుపుతూ బాధితులకు అండగా నిలవడం జరిగింది.అనంతరం కలెక్టర్ కార్యాలయం వెలుపల మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మన్యం జిల్లాలో రెడ్ బుక్ పాలన కొనసాగుతుందని అందుకు జిల్లా యంత్రాంగం కూడా పచ్చ చొక్కాలు వేసుకొని వారికి వత్తాసు పలకడం నిజంగా దౌర్భాగ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, సర్పంచ్లు గండి శంకర్రావు, బడే శ్రీరంజన్, మడక విశ్వనాథం, వై తిరుపతి రావు, పండు, పెండ రమణ, సవరాపు రాజారావు జి సతీష్, యంకన్న, రంభా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, వై రమణమూర్తి, నాయకులు మజ్జి శేఖర్, తొడబండి రవి, దుర్గ, వి ఓ ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభీష్టం మేరకే కూటమి ప్రభుత్వ పాలన



పార్వతీపురం,సెప్టెంబర్ 23(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రజల అభీష్టం మేరకే కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాచిపెంట మండలం పాంచాలి గ్రామంలో మంత్రి సంధ్యారాణి సోమవారం పాల్గొన్నారు. గ్రామస్తులు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది ఒక చంద్రబాబు నాయుడుకు సాధ్యమని ఆమె అన్నారు. 35 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ లను పునః ప్రారంభించారని, నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని మంత్రి తెలిపారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని 3 నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు.గత 5 ఏళ్ళలో యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పార్వతీపురం మన్యం జిల్లాలో 850 మంది యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి 470 మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన కూటమి ప్రభుత్వానిదే అని మంత్రి అన్నారు. విజయవాడ వరద బాధితుల కోసం పాంచాలి హై స్కూల్ విద్యార్థులు రూ.7 వేలు మంత్రి సంధ్యారాణికి అందించారు. విద్యార్దులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అటవీ అధికారి జిఏపీ ప్రసూన, స్థానిక అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు "సామూహిక శ్రీమంతాలు" నిర్వహించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 23: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, జి.దొంతమూరులో "పౌష్టి కాహర మాసోత్సవాలు" కార్యక్రమాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు "సామూహిక శ్రీమంతాలు" ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,రంగంపేట మండల %చీణాూ% నాయకులు, మహిళలు,జి.దొంతమూరు గ్రామ %చీణాూ% నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కోర్టు సంచలన తీర్పు

నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 23:

అనంతపురం మండలం కందుకూరు గ్రామానికి చెందిన శివారెడ్డి హత్య కేసులో ఏడుగురుకి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులో ముగ్గురిని నిర్దోషులుగా తేల్చారు. 2018 లో పొలంలో ఉండగా శివారెడ్డి హత్యకు గురయ్యారు. నేరం రుజువు కావడంతో బాలకృష్ణ, రమేష్, అశోక్, భాస్కర్, విజయ్ కుమార్, సూర్యనారాయణ, మహేంద్ర లకు కోర్టు శిక్ష విధించింది.

## చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి- జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్



పార్వతీపురం సెప్టెంబరు 23(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 15 ఫిర్యాదులు అందాయి.ఈ స్పందన కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా ,డి.సి.ఆర్.బి. సిఐ జి.డి.బాబు, డి.సి.ఆర్.బి. ఎస్ఐ పాపారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మనో వికాస్ సంస్థ అధినేత జుత్తుక విల్సన్ కురెండవ సారి గిన్నిస్ రికార్డ్



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 23: ఊల్ దారాలతో గ్రానీ స్క్వేర్స్ (మహిళలు ధరించే ఊలు వస్త్రం) విశాఖ జుత్తుక విల్సన్ పట్టణానికి చెందిన 'మహిళా మనో వికాస్' సంస్థ సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చింతపల్లి లాకు కి చెందిన జుత్తుక జెస్సీ విల్సన్ రెండవసారి, మరియు వారి కుమార్తె హదస్సా మొదటిసారి భాగస్వామిగా గిన్నిస్ రికార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు సూరిభట్ల మాధవి ఆధ్వర్యంలో 400 మంది గృహిణులు కలిసి 58,112 గ్రానీ స్క్వేర్స్ తయారు చేసి గిన్నిస్ రికార్డ్ సృష్టించారు. ఈ బృందంలో సభ్యురాలి గా ఉన్న జెస్సీ విల్సన్ మరియు వారి కుమార్తె హదస్సా భాగస్వాములు గా ఉన్నారు. ఆదివారం విశాఖ పట్టణంలో నిర్వహించిన అతి పెద్ద గ్రానీ స్క్వేర్స్ ప్రదర్శనను పరేశీలించిన గిన్నిస్ రికార్డ్ ప్రతినిధులు లార్జెస్ట్ డిస్ ప్లే ఆఫ్ క్రోచెట్ గ్రానీ స్క్వేర్స్ గా ధృవీకరణ పత్రం అందిచినట్లుగా మరియు తాను రెండు సార్లు గిన్నిస్ రికార్డు అందుకున్నందుకు తమ కుమార్తె మొదటి సారి గిన్నిస్ రికార్డు అందుకునందుకు ఆనందగా ఉందని జెస్సీ విల్సన్ చెప్పారు.

## మామిళ్ళపల్లి లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం..





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి )23సెప్టెంబర్

గుంటూరు జిల్లా, మామిళ్ళపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అవినీతి అరాచక పాలన సాగించిందని పేర్కొన్నారు. వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేశారు.

## రెండు రోజుల పాటు బీజేపీ వారధి కార్యక్రమంలో పాల్గొన్ననున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)సెప్టెంబర్ 23..నిజం చెపుతాం న్యూస్..

బిజెపి రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించే బి.జె.పి వారధి కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.వారధి కార్యక్రమంలో భాగంగా విజయవాడలో రెండు రోజుల పాటు ప్రజల సమస్యలపై ఆర్జీలు స్వీకరించి పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే నల్లమిల్లి చర్యలు తీసుకుంటారని తెలిపారు.కావున నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు గమనించాలని కోరారు.

## ప్రస్తుత సమాజంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమైంది..పొన్నూరు అర్బన్ సీఐ రవి కిరణ్



ఫోటోగ్రాఫర్లు మారుతున్న కాలానుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చెందినప్పుడే మనుగడ సాధ్యమని పొన్నూరు అర్బన్ సిఐ రవి కిరణ్ పేర్కొన్నారు.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)23-సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలునందు సోమవారం అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ జిలాని అధ్యక్షతన అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ కార్యక్రమంలో పొన్నూరు అర్బన్ సిఐ రవి కిరణ్ ,డాక్టర్ శివకుమార్ డాక్టర్ కీర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని సభ్యులకు కార్డులు అందించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ రవి కిరణ్ మాట్లాడుతూ సభ్యులకు ఐడి కార్డులు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయటం తో పాటు టెక్నికల్ గా అభివృద్ధి చెందే కెనాన్ వర్క్ షాప్ ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు. . తెనాలి స్వాతి కలర్ ల్యాబ్ అధినేత అనిల్ కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమిష్టిగా ఉంటే ఏదైనా సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న షేక్ జమీర్ ,డిబిజి తిలక్ బి ప్రసాద్ ,ఆలపాటి సృజన్, వెంగళరెడ్డి లను అర్బన్ సీఐ రవి కిరణ్, డాక్టర్ శివకుమార్ లు పూలమాలలు దృశ్యాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి జిల్లా కమిటీ సభ్యుడు ఆరేటి రామారావు పాటలు పాడి అందరినీ అలరించారు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గేరా సుధీర్, షేక్ జానీ, బి .రామాంజనేయులు , షేక్ జమీర్ , శంకర్ ,బొనిగల రవి, గంగాధర్ , ఆలపాటి సృజన్ ,బి .ప్రసాద్, వెంకట్, ఏం ఏం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంగళరెడ్డి, షేక్ గుల్జార్, గోవర్ధన్, గేరా చంటి, ఆంజనేయులు, బి. వెంకటేశ్వరరావు గోపి, చందోల్ బాషా, శ్రీనివాసరావు, బొనిగల రవీంద్ర, వెంకటేష్ ,చెన్నకేశవ, షేక్ రఫీ, షేక్ రహంతుల్లా, నక్కల బాలరాజు, ఆంజనేయులు, సీసీ సాంబయ్య, ఎండి గౌస్, డిజి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని యువకుడు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)23-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామం జిబిసి రోడ్డుపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం పొన్నూరు వైపు నుంచి ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై గుంటూరు వైపు వెళుతుండగా అతివేగంగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. షేక్ ఖాసీం (25) అక్కడకక్కడే మృతి చెందగా హను, రభసాని లకు తీవ్ర గాయాలయ్యాయి.

## అశ్వస్తతకు గురైన వైసీపీ నేతలను పరామర్శించి, ధైర్యం చూపుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి




నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 23: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పలువురిని సోమవారం వైసీపీ పార్టీ తరపున భాదలు పడుతున్న భాధితులను పరామర్శించారు. రంగంపేట మండలం వీరంపాలెం గ్రామంలో ఇటీవల తానంకి లోవరాజు గారు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వారిని పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సత్తి పరామరి చేశారు.సంబంధిత గ్రామంలో గ్రామ సర్పంచ్ మత్స్య వీరభద్రరావు (బుజ్జి), కండ అర్జున్, మత్స్య సతీష్, మత్స్య రామకృష్ణ, మత్స్య సత్యనారాయణ, తోటకూర సత్యనారాయణ, లంక శేషగిరి, సంకట వీరన్న తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.అనంతరం వీరంపాలెం గ్రామంలో ఇటీవల మత్స్య త్రిమూర్తులు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారిని ఆయన పరామర్శించారు.వారి వెంట గ్రామ సర్పంచ్ మత్స్య వీరభద్రరావు (బుజ్జి), కండ అర్జున్, మత్స్య సతీష్, మత్స్య రామకృష్ణ, మత్స్య సత్యనారాయణ, తోటకూర సత్యనారాయణ, లంక శేషగిరి, సంకట వీరన్న తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. అదే గ్రామంలో ఇటీవల మత్స్య వెంకట్రావు అనారోగ్యంతో బాధపడుతున్నారని వారిని కూడా అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ప్రత్యేక పూజలు

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)23- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో శ్రీ స్వర్ణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూటమి శ్రేణులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లూరి అప్పారావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా సనాతన ధర్మం పరిరక్షణకై పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని కూటమి శ్రేణులు పూజలు చేశారు.

## ప్రమాదభరితంగా విద్యుత్ స్తంభం..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)23- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం 26వ వార్డు ఇటికింపాడు ప్రధాన రహదారి జండా చెట్టు వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదపరితంగా మారింది. స్తంభంపై విద్యుత్ వైర్లు మధ్య షార్ట్ సర్క్యూట్ వలన పెద్దపెద్ద మంటలు చెలరేగటంతో వార్డు ప్రజలు, ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సమస్యను విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని ప్రజలు తెలిపారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## సంకాడలో "ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం


ముఖ్యఅతిథిగా అల్లూరి జిల్లా టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి

నిజం న్యూస్ గూడెం కొత్తవీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 23) సోమవారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జీకే వీధి మండలం శంకడా పంచాయతీ శంకడా గ్రామంలో పాడేరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణి , రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నాయుడు , వీరామహిళా కిట్లంగి పద్మ , మాజీ ఎంపీపీ, ప్రస్తుత ఎంపీపీ, జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్లె వీర వెంకట్ జి కే వీధి మండల అధ్యక్షులు ముక్కాలి రమేష్ చింతపల్లి మండల అధ్యక్షులు కిల్లో పూర్ణచ్చందరావు, అల్లూరి జిల్లా ఉప అధ్యక్షులు బోండ్ల చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోర్ టు డోర్ వెళ్ళి ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన మంచి కార్యక్రమాలను,ప్రభుత్వం అమలు చేసిన పథకాలను గురించి వివరించి. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో రింతడా లో మెగా వైద్య శిబిరం

నిజం న్యూస్ జీ.కే వీధి (సెప్టెంబర్ 23:- )మండలంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో గాయత్రి ఆసుపత్రి సహకారంతో జీకే వీధి మండలంలోని రింతాడ గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ముందుగా సచివాలయం ఆవరణంలో సత్యసాయి చిత్రపటానికి పూలమాలవేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. జీకే వీధి, చింతపల్లి మండలాలకు చెందిన సత్యసాయి సేవా సమితి ల నేతృత్వంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి మన్యంలో ఎన్నడు కనివిని ఎరగని రీతిలో మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన ప్రజలే గాక చింతపల్లి మండలానికి చెందిన ప్రజలు సైతం వారికున్న చిన్న చిన్న రుగ్మతలను వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యుల చేత చికిత్స పొందారు. వీరిలో మెరుగైన వైద్య సేవలు అవసరమైన రోగులను సాయిరాం ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం తరలించి గాయత్రి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారికి భోజన వసతి సౌకర్యం కల్పించేందుకు సత్యసాయి సేవా సమితి కృషి చేసింది. వైద్య సేవలు పొందాలనుకున్న రోగులు విధిగా ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులు తీసుకురావాలని సత్యసాయి సేవా సమితి సభ్యులు సూచించారు. రింతాడలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి వివిధ రుగ్మతలతో, పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 500 పైచిలుకు రోగులకు ఆయా రంగాల వైద్య నిపుణులు వైద్య సేవలు అందించారు. వీరిలో మెరుగైన వైద్య సేవలు అవసరమైన రోగులను గుర్తించి వారిని సాయిరాం సేవ సమితి సభ్యులు సుమారు 57 మంది రోగులకు అత్యవసర సేవల నిమిత్తం విశాఖపట్నం తరలించారు. వైద్య శిబిరానికి విశాఖపట్నం గాయత్రి ఆసుపత్రి వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నూరు మండలంలో పిడుగు పడి తాడిచెట్టు దగ్ధం..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)23- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామ%శీ% లో సోమవారం ఉరుములు, మెరుపుల తో పాటు భారీ వర్షం కురిసింది. వెల్లలూరు గ్రామంలో తాడి చెట్టు మీద పిడుగు పడి చెట్టు పూర్తిగా కాలిపోయింది. జనవాసాల మధ్య కూతవేటు దూరంలో పిడుగు పడటంతో చుట్టుప్రక్కల వారు భయాందోళనకు గురయ్యారు. పిడుగుపాటుకు ఆస్తి , ప్రాణ నష్టం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యుత్ సిబ్బంది పై తేనెటీగల దాడి



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 23: భూపాలపల్లి కేంద్రంలోని బాంబులగడ్డ వద్ద విద్యుత్ అధికారులపై తేనెటీగలు దాడి చేశాయి. స్థానిక సమాచారం ప్రకారం ..33కేవీ నందిగామ ఫీడర్లో మరమ్మతులో భాగంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు కొడుతున్న సమయంలో విద్యుత్ సిబ్బందిపై తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో తిరుపతి లైన్మెన్, అనిల్ ఏఎల్ఎం, మహేష్ ఏ ఎల్, రతన్సింగ్ ఏఎల్ఎం, రవి అన్ మేనేడ్ తీవ్రంగా గాయపడ్డారు, వారిని హుటాహుటిన భూపాలపల్లిలోని ఆసుపత్రిలో అడ్మిట్ చేసి, వైద్యాన్ని అందిస్తున్నారు. వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని వైద్య సదుపాయాన్ని ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి గారు ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే భూపాలపల్లి జిల్లా సూపర్ ఇంటెంటింగ్ ఇంజనీర్ బి మల్చూరు నాయక్ గారు పరామర్శించి, నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏడీఈ బి శ్రీనివాసుల యాదవ్, భూపాలపల్లి టౌన్ సబ్ ఇంజనీర్ బి.రణధీర్ మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

## - ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు



చెన్నారావుపేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 23(నిజం న్యూస్ )ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు అన్నారు ఈనెల 27న ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా తెలంగాణ ఉద్య మకారుల కు ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున కార్యక్రమానికి రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, అధ్యక్షతన జరుగు కార్యక్ర మానికి ఎమ్మెల్సీ కోదండ రాం ,మంత్రులు శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ తదిత రులు హాజరుకానున్నారు ఉద్య మకారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరుతున్నాను ఈ కార్యక్ర మంలో వరంగల్ జిల్లా ఉపాధ్య క్షుడు మల్లాడి వీరారెడ్డి వరంగల్ జిల్లా మీడియా ఇంచార్జి నర్మెట యాదగిరి ,చెన్నా రావుపేట మండల అధ్యక్షుడు ఉప్పు నూతల లింగమూర్తి నెక్కొండ మండల అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి ఖానాపూర్ మండల అధ్యక్షుడు రజినీ కాంత్,నల్లబెల్లి మండల అధ్యక్షలు సాంబరావు, నర్సంపేట మండల అధ్యక్షులు మురళి, , పట్టణ అధ్యక్షులు బండి కొమురయ్య, దుగ్గొండి మండల అధ్యక్షులు సదా నందం, నర్సంపేట నియోజ కవర్గం, నాయకులు మండల గ్రామ ఉద్యమకారులు , నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరుతున్నాను ...

# రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ- 2024




రామగుండం సెప్టెంబర్ 23 ,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా %-% 2024 కార్యక్రమంలో భాగంగా..సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో,ట్రాఫిక్ పోలీస్ అధికారులు,సిబ్బంది కలసి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సి ఐ రాజేంద్ర ప్రసాద్,ఎ ఎస్,ఐ.మల్లేశం తో పాటు,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తో పాటు,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల టియుడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 23:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్, ప్రధానకార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు సామల శ్రీనివాస్ లు ఈ సందర్భంగా జనంసాక్షి, ప్రజాతంత్ర స్టాఫ్ రిపోర్టర్లు తడుక సుధాకర్, సారేశ్వర్ లకు సభ్యత్వాన్ని అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్, శ్యామ్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు మిత్రులు సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవాలని, మిగతా జర్నలిస్టులు కూడా సభ్యత్వాన్ని తీసుకుని సహకరించాలని కోరారు. త్వరలోనే అన్ని మండలాల్లో కూడా పర్యటిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం






రామగుండం సెప్టెంబర్ 23,నిజం న్యూస్. సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటిద్దాం.నాలుగు లేబర్ కోడ్ల ప్రతులను దగ్ధం చేద్దాం-కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు,ఈరోజు గోదావరిఖని 2 ఇంక్లైన్ లో సిఐటియు, హెచ్ ఎం ఎస్,ఐ ఎఫ్ టి యు,టి ఎస్ యు ఎస్,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక చట్టాల పేపర్లు దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...2019లో వేతనాల కోడ్ను,2020లో ఐఆర్ కోడ్, ఓఎహెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించింది. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టింది.కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసింది.పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసింది.గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు,సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదు.2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు,ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మికవర్గానికి ద్రోహం చేయడానికే నిశ్చయించుకున్నది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారు.ఈ పూర్వ రంగంలో కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న,బ్లాక్ డేనీ, పాటించాలని కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి,పట్టణ, పారిశ్రామిక కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె హక్కు,పని గంటలు,అక్రమ తొలగింపులు,మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం,సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఈ లేబర్ కోడ్లను నిరసిస్తూ బ్లాక్ డే కార్యక్రమం జయప్రదం పిలుపునిచ్చారు.దేశంలో అవలంభించిన ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు,విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు,నేషనల్ మానిటైజేషన్ పైడ్లైన్ వంటి అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయి.ప్రభుత్వరంగాన్ని ఆధారం చేసుకొని విదేశీ,స్వదేశీ బహుళజాతి సంస్థలు లక్షల కోట్ల రూపాయలు లాభాలను ఆర్జిస్తున్నాయి. ఎ భారతదేశ స్వావలంబనను బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచింది.ప్రభుత్వరంగంఅంటే కేవలం ఆయా సంస్థల్లో పనిచేసే కార్మికుల ప్రయోజనాల కోణం మాత్రమే కాదు, ప్రభుత్వరంగం ద్వారా దేశ మౌలిక సదుపాయాల కల్పనతో పాటు,ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు లభ్యమవుతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు,బీమా సంస్థల వల్ల కోట్లాది ప్రజల ప్రజా ధనానికి భద్రత లభిస్తున్నది.సమాజంలో అణగారిన తరగతుల హక్కులకు సామాజిక న్యాయం కొంత మేరకు కాపాడుతున్న.ప్రభుత్వ రంగాన్ని కొల్ ఇండియా సింగరేణిని, కాపాడుకోవడానికి 30 ఏళ్ళలో కార్మికవర్గం21 దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించింది.గడిచిన పదేళ్ళలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని కోల్ ఇండియా సింగరేణిని కార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేస్తున్నది. నేషనల్ మానిటైజేషన్ పైడ్లైన్ ప్రాజెక్ట్ 2021లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రభుత్వ ఆస్తుల్లో కోర్ మరియు స్ట్రాటజిక్ ఆస్తులు కూడా ఉన్నాయి.వీటి పని తీరు అద్భుతంగా ఉన్నది.అయినప్పటికీ డెబ్భై ఐదేళ్ళ స్వయంకృషితో నిర్మించుకున్న ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేసేందుకు బరితెగించింది. ప్రైవేటీకరణ అంటే ప్రభుత్వరంగాన్ని ముక్కముక్కలుగా (రిటైల్గా)అమ్మకుండా నేషనల్ మానిటైజేషన్ పైడ్లైన్ పథకం పేరుతో ప్రభుత్వరంగాన్నే హెరీల్సేల్గా అమ్మేయడానికి నిర్ణయించడం అత్యంత ప్రమాదకరం అన్నారు. ప్రస్తుతమున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల చట్టపరమైన కనీస హక్కులను హరిస్తున్నది.వీటి వల్ల ప్రభుత్వరంగ కార్మికులు మరియు ట్రేడ్ యూనియన్ల హక్కులు కోల్పోతాయి.జీతాల పెంపుదల కోసం కార్మికులకున్న బేరసారాల హక్కులను కోల్పోయే ప్రమాదమున్నది.కొత్త ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియపై తీవ్ర ఆంక్షలు విధించబడతాయి.ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రార్లకు విస్తృత అధికారాలు కల్పించబడ్డాయి.కేంద్ర లేదా రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ప్రస్తుత ధృవీకరణ వ్యవస్థ తొలగించబడింది.ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలా కష్టం. మూడు వందల కంటే తక్కువ కార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించవు.ఈ విధంగా ఆచరణలో కార్మిక చట్టాల ద్వారా లభించిన అనేక హక్కులు రద్దు చేయబడతాయి.ఈ నేపథ్యంలో 2024 సెప్టెంబర్ 23న జరుగు దేశవ్యాప్త బ్లాక్ డే నిరసన కార్యక్రమంలో,సిఐటియు నుండి మెండె శ్రీనివాస్,పి శ్రీనివాసరావు, వంగల రాములు,ఏ.శంకరన్న,పి. సమ్మయ్య, తిప్పారపు రాజు, కుమార్,బీమా నాయక్,హెచ్ ఎం ఎస్ నుండి రియాజ్ అహ్మద్,జక్కుల నారాయణ,రామచందర్, ఐఎఫ్టియు,నుండి ఈ నరేష్,ఈదునూరి రామకృష్ణ,ప్రసాద్,టి ఎస్ యు ఎస్ నుండి శేఖర్,రాయపోశం, పాల్గొన్నారు.

# సోషల్ మీడియా మేలు ద్వారా..ఏపీకే ఫైల్ ద్వారా లింకులను క్లిక్ చేసి,ఓపెన్ చేయరాదు

## - డీఎస్పీ వెంకటరమణ సైబర్ క్రైమ్ పోలీస్ రామగుండం



రామగుండం సెప్టెంబర్ 23,నిజం న్యూస్. డీజీపీ షికా గోయల్ ఆధ్వర్యంలో రామగుండం సీపీ అన్ శ్రీనివాస్,ఆదేశాల మేరకు డిఎస్పీ వెంకటరమణ మరియు ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ టీం వారి,ఇన్వెస్టిగేషన్లో... భాగంగా క్రైమ్ నెంబర్ 32 ఆఫ్ 20 24 అండర్ సెక్షన్ 318(4) బీ ఎన్ఎస్ సెక్షన్ 66 (డీ ) ఐ.టి యాక్ట్ లో విక్టిమ్కి తేదీ 21.07.2024 రోజున తన మొబైల్ ఫోన్ కి ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి,మీరు ఒక మనీ లాండరింగ్ కేసులో ఉన్నారు,ఈ కేసు నుండి మీరు బయట పడాలంటే మీరు నేను చెప్పిన అకౌంట్ నెంబర్ కి చెప్పినంత అమౌంట్ ని పంపించండి,మేము మీ డబ్బును చెక్ చేసిన తర్వాత మీ అకౌంట్ కి తిరిగి పంపిస్తాము,మేము ముంబై పోలీస్ స్టేషన్ నుండి మాట్లాడుచున్నాము, మేము చెప్పిన ప్రకారం చేయకపోతే త్వరగా జైలు కి వెళ్తావు అని బెదిరించగా...అతని మాటలు నమ్మి భయంతో విడతల వారీగా1,43,75,000 రూపాయలు పంపినాడు తర్వాత తాను సైబర్ ఫ్రాడ్ అయ్యిందని తెలుసుకొని అప్పుడు,1930 కి కాల్ చేయడం జరిగింది.తేదీ 21.7.2024 రోజున డిఎస్పి వెంకటరమణ సార్ టీం ఆధ్వర్యంలో దేవుపేట్ వాసిం జిల్లా మహారాష్ట్ర లో ఉంటున్న ఆ వ్యక్తిని సంతోష్ శ్రీకృష్ణ నాగల్కర్ పట్టుకొని, విచారించగా అతని వద్దనుండి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో నేరస్థుడు తన దగ్గర ఉన్నటువంటి నేరస్తుడి ఫోన్ నెంబర్ చూపించాడు.బ్యాంక్ అకౌంట్ లను ట్రాన్సక్షన్స్ ట్రాన్సఫర్లను కమీషన్ కింద కొంత డబ్బులకు అమ్ముకునేవాడు.ప్రాన్డాస్టర్ ఇతని బ్యాంక్ అకౌంట్ లను సైబర్ నెలలో ఉపయోగించేవారు.ఈ బ్యాంక్ అకౌంట్ లో దేశంలో పద్దెనిమిది నేరాలలో ఉపయోగి%శీ% చినారు.మరియు ఎంత అమౌంట్ ట్రాన్స్ఫర్ అయింది,ఎన్ని కేసులలో ఈ బ్యాంకు అకౌంట్స్ ఉపయోగించినారు,ఈ నేరాలలో ఎంత మంది పాల్గొన్నారు,ఇంకా తెలుసుకొనవలసి ఉంది ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా సైబర్ నేరగాళ్లు ప్రజలను పోలీస్ వాళ్ళం మాట్లాడుచున్నాము అని ఫోన్ లు చేసి భయభ్రాంతులకు గురి చేసి,పెద్ద మొత్తంలో డబ్బును కాజేసి మోసం చేస్తారు.కాబట్టి ఇందులో డబ్బులు పెట్టి మోసపోకూడదు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 41% నేరాలు ఎక్కువగా ఇవే జరుగుతున్నాయి.సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా డబ్ల్యు డబ్ల్యు డాట్ సైబర్ క్రైమ్ డాట్ జివో వి డాట్ ఇన్ పోర్టల్ లో లాగిన్ అయ్యి,పిటిషన్ జనరేట్ చేయాలి.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి లక్ష రూపాయల రాయితో రుణమాఫీ మీద,సోషల్ మీడియా మేలు ఏపీకే ఫైల్ ద్వారా లింకులు వస్తున్నాయి.వాటిని ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయరాదు.డిఎస్పి వెంకటరమణ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ రామగుండం.

# సింగరేణి కార్మికులకు,కాంట్రాక్టు కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి బాలరాజ్





రామగుండం సెప్టెంబర్ 23, నిజం న్యూస్. సింగరేణి చరిత్రలో మొదటిసారిగా సింగరేణి కార్మికులతో పాటు, కాంట్రాక్టు కార్మికులకు 5,000 రూపాలు దసరా బోనస్ ప్రకటించడం,చాలా సంతోషం గా ఉందని ఐ ఎన్ టి సి నాయకులు జనగాం శ్రీనివాస్ మరియు ఓరుగంటి కృష్ణ ,అధ్యక్ష తన 5 ఇంక్లైన్ కాంట్రాక్ట్ కార్మికులు,మహిళా కార్మికులు ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు,ఎంపీ వంశీ కృష్ణ,రామగుండము ఎమ్మెల్యే రాజఠాకూర్ మక్కాన్ సింగ్ ల చిత్రపటాలకి, పాలాభిషేకం చేయడం జరికింది.కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి బాలరాజ్ ముఖ్య అతిధిగా పాల్గొని, వారు మాట్లాడుతూ...గత టీ ఆర్ ఎస్ ప్రభుత్యం ఎప్పుడు కూడా కాంటాక్ట్ కార్మికులను పట్టించుకున పాపన పోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కార్మికులతో పాటు, కాంట్రాక్టు కార్మికులకు ఇవాళ దసరా బోనస్ ప్రకటించడం చాలా సంతోషమని,ఇంకా రాబోయే కాలంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్,ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు కార్మికుల,కర్షకుల,అభివృద్ధి కి ఎల్లపుడు కృషి చేస్తారని తెలిపారు,ఇంకా ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళా కాంట్రాక్టు కార్మికురాలు నేరుగా ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తో ఫోన్ లో మాట్లాడుతూ..వారి సంతోషాన్ని పంచుకున్నారు.గతం లో ఎప్పుడు కూడా మాకు ఒక పైసా కూడా బోనస్ ఇవ్వలేదని,మీరు గెలిచాక మా అందరిని గుర్తు పెట్టుకొని మాకు బోనస్ ఇపించడం మాకు చాలా ఆనందనము గా ఉందని, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఉలంగుల రమేష్,మోయిను సన్నీ,తుమ్మల చంద్రశేఖర్ గౌడ్,చిగురు సాయి,అజీమ్ అధిక సంఖ్యలో కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# కడవరకు ప్రజా సమస్యల పరిష్కారంకై పోరాడిన వారే నిజమైన కమ్యూనిస్టులు

## - సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.

## -సీపీఎం నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ సంస్మరణ సభ.




తొర్రూరు సెప్టెంబర్ 23(నిజం న్యూస్)తుది శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన వారే నిజమైన కమ్యూనిస్టులని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో సిపిఎం గ్రామ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ సంస్మరణ సభ సిపిఎం గ్రామ కార్యదర్శి మర్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సాదుల శ్రీనివాస్, సిపిఎం నాయకులు వీరబోయిన రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి... మౌనం పాటించారు. ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వీరబోయిన రమేష్ చిన్నతనం నుండే సిపిఎం పార్టీలో చురుగ్గా పాల్గొంటూ అనేక సమస్యల పైన పోరాడమే కాకుండా ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉండి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై కూడా అనేక ఉద్యమాలు చేశాడని... అలాంటి వీరబోయిన రమేష్ మరణం సిపిఎం పార్టీకి ఫీల్డ్ అసిస్టెంట్లకు తీరనిలోటని అన్నారు. వీరబోయిన రమేష్ మరణానికి కారణమైన మున్సిపాలిటీ శాఖ తక్షణమే వారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ అన్ని పార్టీలను కలుపుకొని తొర్రూరు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై స్పందించి బాధిత కుటుంబానికి మున్సిపల్ శాఖ నుండి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయడమే కాకుండా రమేష్ సతీమణికి ఉద్యోగం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సూర్ణం సోమయ్య, ఆకుల రాజు, బొల్లం అశోక్, సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, తొర్రూరు పట్టణ కార్యదర్శి కోమనబోయిన యాకయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, బీఆర్ఎస్ నాయకులు కంటాయపాలెం మాజీ ఉపసర్పంచ్ లక్కిడి శ్రీధర్, సిపిఎం నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సిపిఎం సీనియర్ నాయకులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, జంజిరాల శంకర్, బోర స్వామి, జితేందర్ రెడ్డి, సిపిఎం నాయకులు, తాజా మాజీ వార్డ్ మెంబర్ మట్టపల్లి కుమార్, సాయిమల్లు, యాకన్న, వెంకట్ రెడ్డి, శివ ప్రసాద్, కొండ రాము, నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర నాయకులు బాల్నె సతీష్, నజీర్, బొల్లం మమత, పొడగంటి ఎల్లమ్మ, కంటాయపాలెం గ్రామస్తులు రమేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలో మంగళ పెల్లి రిత్విక్ బంగారు పతకం



తొర్రూర్ సెప్టెంబర్ 23(నిజం న్యూస్) తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళపల్లి అనిత రవికుమార్ల కుమారుడు మంగళపెల్లి రిత్విక్ నిన్న తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం లో జరిగిన స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. కటాస్ ,స్పారింగ్, వెపన్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు. ఇతడు తొర్రూరులోని అభ్యాస్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్నాడు గతంలో నేషనల్ లెవల్లో కూడా బంగారు పతకాలు సాధించాడు. కోచ్ సోమ శ్రీధర్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకొని రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించినందుకు పలువురు అభినందించారు.

## లీడ్ లైబ్రరీని సందర్శించిన ఆదర్శ లా కళాశాల విద్యార్థులు



నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 23(నిజం న్యూస్ ) రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రంథాలయ ఉద్యమానికి కృషి చేస్తున్న లీడ్ లైబ్రరీని ఆదర్శ లా కళాశాల విద్యార్థులు సందర్శించారు. లీడ్ ఫౌండేషన్ మరియు ఆదర్శ లా కళాశాల విద్యార్థులు సమన్వయంతో గత కొంతకాలంగా వివిధ పాఠశాలల్లో పోక్సో చట్టంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. తమ వంతు సహాయంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు లీడ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. మంగళవారి పేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ ఉచితంగా షూస్ అందించారు. ఈ సందర్భంగా లా విద్యార్థులు అర్జున్, అనూష, బాలకృష్ణ, పవన్, వాహెద్, సాయిలను లీడ్ గ్రంథాలయం వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి దంపతులు అభినందించారు.

## డిజిటల్ మీడియా రాష్ట్ర ఉపాధ్యాక్షుడుగా కె. వెంకటాచారి



మంగపేట, సెప్టెంబర్,23 (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర డిజిటల్ మీడియా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కె. వెంకటాచారి ఎన్నుకోవడం జరిగింది ఆదివారం హన్మకొండ లోని యం స్ రెడ్డి కంప్లెక్స్ లో తెలంగాణ డిజిటల్ మీడియా ఆవిర్భావ సభ సందర్భంగా రాష్ట్ర కమిటీ ని వ్యవస్థాపాక అధ్యక్షులు ఎంపెల్లి ముత్తేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులుగా రాజేందర్ ప్రసాద్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి గా మహబూబాబాద్ చెందిన బొడ్డు అశోక్ ఉపాధ్యక్షులు కె వెంకటాచారి కోశాధికారి గా వరంగల్ కు చెందిన సారంగపాణి సభ్యులు గా కన్నయ్య శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.. నన్ను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నుకున్న రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలిపిన కె.వెంకటాచారి..

## మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి కనీస వేతనాలు అమలు చేయాలి



**- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్23(నిజం న్యూస్ ).మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి కనీస వేతనాలు అమలు చేయాలి అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ ఆధ్వర్యంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగినది అనంతరం సమస్యలను వివరిస్తూ పంచాయతీ ఉద్యోగులు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నామని ఇప్పటివరకు పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలుగా నీ పీఎఫ్ గానీ ఈఎస్ఐ గాని,డ్యూటీ గాని ఎటువంటి ప్రభుత్వ సౌకర్యాలు నోచుకోలేదని మరియు గత ప్రభుత్వం పి ఆర్ సి లో పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకురాకుండా విస్మరించిందని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు మెడకు ఉరితాడులా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు న్యాయం చేయాలని 51 జీవో సవరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారని కనీస వేతనాలు అమలు చేయాలని పి అర్ సి పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకోవాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పిఎఫ్ ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని పంచాయతీ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే శ్దొంతి మాధవ రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించదమైనది వారు కోరారు ఈ కార్యక్రమంలో బొక్కల శ్యామ్ కుమార్ గుండె ఐలయ్య కన్నం యాకయ్య జను శ్రీను తదితరులు పాల్గొన్నారు

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యధాతథంగా ఉంచాలి

**- మహబూబాబాద్ తహసిల్దార్ కు వినతిపత్రం.**

- ప్రతాపనీ అనే పాండు రంగయ్య, ఆర్యవైశ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేర్లు యధావిధిగా ఉంచాలని మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిటి పద్మావతికి వినతి పత్రం సమర్పించారు.భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు.పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, ఏ రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదు. దేశం గర్వించదగ్గ నాయకుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడు. స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మాగాంధీ.ప్రశంసలందుకున్నారు. హరిజనోద్ధరనే తన లక్ష్యంగా స్వీకరించి హరిజనులకు దేవాలయాల ప్రవేశానికై నిరాహారదీక్ష చేసి సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షను రూపుమాపుటకు తీవ్రంగా కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడ్డారు.ఆమహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు వారి పేరు పెట్టుకొని భావితరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ వారికి సముచిత రీతిలో గౌరవించుకుంటున్నాము.తేది.02.08.2024వ తేదీన జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్ట్ పార్టీ కోరిక ను నెరవేర్చినవారైతే ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసిన వారైతారని కానీ మీరు పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీలు అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులు ఖండిస్తున్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం. అందులో ఎంతమాత్రము సందేహం లేదు. కాని ప్రతాపరెడ్డిని ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్ధం ఏదేని కొత్త ప్రాజెక్టు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించాలని అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజెప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరును యధాతథంగా ఉంచాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తరపున మీకు విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో వంగేటి అశోక్ కుమార్ .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రతాపని పాండురంగయ్య రాష్ట్ర కార్యదర్శి ,పొద్దుటూరు గౌరీ శంకర్.రాష్ట్రఉపాధ్యక్షులు,నాళ్ల నరసింహారావు. మాజీ జిల్లా అధ్యక్షులు,వేంశెట్టి కిషోర్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బోనగిరి గిరిధర్ గుప్తా. మండల అధ్యక్షులు, యిమ్మడి కృష్ణమూర్తి. పట్టణ అధ్యక్షులు, జంగాల సదాశివుడు, గెల్లి మురళి ప్రతాపని వెంకటేశ్వర్లు , సోమ శ్రీనివాస్,నాళ్ళ వేణుగోపాల్,బబ్బిలి శెట్టి శ్రీను,సోమనాగన్న,చల్ల రామ్మూర్తి, సోమ సుమతి, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 25న హైదరాబాద్ లో జరిగే కులగణన మార్చ్ ను విజయవంతం చేయండి

**- ఈనెల 25న హైదరాబాద్ లో జరిగే కులగణన మార్చ్ ను విజయవంతం చేయండి బీసీ కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి**

**- కులగణన చేస్తారా... లేదంటే కుర్చీలు ఖాళీ చేస్తారా...**

**- బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 23(నిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని మహార్యాలీనీ విజయవంతం చేయాలని నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 25న హలో బీసీ... చలో హైదరాబాద్... కుల గణన మార్చ్ సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు జరిగే మహార్యాలీలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం గ్రామ, మండల, నియోజకవర్గ మరియు వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అదే విధంగా అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పార్టీలకతీతంగా బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుల గణన మార్చ్ ను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే సమగ్ర కులగణన ను చేపట్టి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కామారెడ్డి లో బీసీ గర్జన సభ పెట్టి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అంతేకాకుండా తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచిందని అనుకున్నట్టుగానే బీసీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జనవరిలో రాహుల్ గాంధీని కలిసి తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే సమగ్ర కులదలన చేపట్టాలని కోరడం జరిగిందని అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా కలవడంతో కలిసిన వారం రోజుల్లోనే రాష్ట్ర మంత్రి వర్గంలో తీర్మానం చేయడం వెనువెంటనే ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి జీవో నెంబర్ 26 ను విడుదల చేసి 150 కోట్ల బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చెప్పిన విధంగా మీరు కులగణన చేస్తారా... లేదంటే మీ కుర్చీలు ఖాళీ చేస్తారా... అని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శులు ఓడపెల్లి రమేష్ మేర, శీరంశెట్టి రాజేందర్, బేతి భాస్కర్, గాండ్ల శ్రీనివాస్, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, కొలిపాక సుధాకర్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఏటూరు నాగారంలో మిర్చి క్లస్టర్ ఏర్పాటు చేయండి...

**- కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి చొరవ చూపండి**

**- జిల్లా కలెక్టర్ ను కోరిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి..**

మంగపేట సెప్టెంబర్ 23 (నిజం న్యూస్)ములుగు జిల్లా ఏటూరునాగారం కేంద్రంగా మిర్చి పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేసి రైతులకు విలువ జోడింపు తో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మిర్చి ప్రాసెసింగ్ మరియు పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఏటూరునాగారం లో ఎండు మిర్చి నిలువ కోసం కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి చొరవ చూపాలని ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ను జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు సోమవారం ఆయన ములుగు జిల్లా కలెక్టర్ టి యస్ దివాకర ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సుగంధ పుస్తకాన్ని బహుకరించారు అనంతరం కలెక్టర్ తో మాట్లాడుతూ ములుగు జిల్లాలో సుగంధ మరియు వాణిజ్య పంటగా మిర్చిని వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్నారని ముఖ్యంగా ఏటూరు నాగారం మంగపేట కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండలాలతో పాటు పొరుగునే ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ మిర్చి సాగు విస్తారంగా చేస్తున్నారనీ కలెక్టర్ కి వివరించారు మారుమూల మండలాల్లో పండిన మిర్చిని వరంగల్ కు తరలించాలంటే రవాణా ఖర్చుల బారం రైతులపై పడుతోందని అదేవిధంగా ఎండుమిర్చి నిలువ కోసం కనీసం ఐదు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న శీతల గిడ్డంగి నిర్మాణానికి చొరవ చూపాలని సాంబశివరెడ్డి కలెక్టర్ ని కోరారు మిర్చి పారిశ్రామిక మరియు ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఎండు మిర్చి రైతులకు విలువ జోడింపు పద్ధతి ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు ఏటూర్ నాగారంలో మిర్చి ప్రాసెసింగ్ మరియు పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు అదే విధంగా వరంగల్ చపట మిర్చికి అంతర్జాతీయ జి ఐ గుర్తింపు కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కృషి చేస్తున్నట్లు సాంబశివరెడ్డి వివరించారు ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు సాంబశివరెడ్డి తెలిపారు కలెక్టర్ ను కలిసిన వారిలో సాంబశివరెడ్డి వెంట షేక్ మోయునుద్దిన్ కటుకూరి సాంబశివరావు ఉన్నారు



## డిఎంజే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొడ్డు అశోక్

**- డి ఎం జే యు రాష్ట్ర కమిటీ ఎన్నిక**

**- మానుకోట వ్యక్తికి కీలక బాధ్యతలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23,( నిజం న్యూస్)డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక డి ఎం జె యూ వ్యవస్థాప అధ్యక్షుడు ముత్తేష్ ఆధ్వర్యంలో ఇటీవలే జరిగింది.హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగిన డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ సమావేశం స్థానిక ఎం ఎస్ రెడ్డి కాంప్లెక్స్ లో జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు బొడ్డుఅశోక్ఎన్నికయ్యారు.గత రెండు దశాబ్దాలుగా వివిధ పత్రికల్లో జర్నలిస్ట్ గా పని చేశారు. గతంలో ఓ చానల్ లో సీఈఓ పనిచేసి స్థానికత పేరుతో 'మానుకోట టైమ్స్ న్యూస్' అనే డిజిటల్ ఛానల్ ని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజా సమస్యలను వెలికి తీయడంలో కీలక భూమిక పోషిస్తున్నారు.తన సీనియార్టీ, డిజిటల్ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్న అశోక్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నట్లు వ్యవస్థాపకులు ముతేష్ తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర కీలక బాధ్యతలు అప్పజెప్పిన వ్యవస్థాపకులు ముతేష్, రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్,జాతీయ నాయకులు చంద శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో డిజిటల్ విప్లవం ముందుకు పోయేందుకు,డిజిటల్ జర్నలిస్టుల హక్కుల సాధనకై, న్యాయమైన డిమాండ్ల సాధనకై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని అశోక్ తెలిపారు.అశోక్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగానే గాక ఖమ్మం, భద్రాది కొత్తగూడెం,నల్గొండ,సూర్యాపేట జిల్లాల ఇన్చార్జి గా కూడా బాధ్యతలు అప్పచెప్పారు. కాగా అశోక్ స్వస్థలం జిల్లాలోని నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో కుటుంబ సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.



## కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలి




కురవి,నిజంచెపుతాం,23: కురవి మండల కేంద్రంలో సిఐటియు కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో "బ్లాక్ డే" నిర్వహించడం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోతిగంటి మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ...కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను ఆమోదించిన సెప్టెంబర్ 23 వ,తేదీని "బ్లాక్ డే" ను సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.,కేంద్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చిందని ఈ లేబర్ కోడ్ ని రద్దు చేసి కార్మిక హక్కులను కాపాడాలని,కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు,ఇర్రి సుధాకర్,గూగుల్ తు సరోజ,మాటేటి జ్యోతి,కొప్పెర సుజిత,దుండి హేమలత,అప్పల కమలమ్మ,బొమ్మగాని శైలజ, ఉపేందర్,వెంకన్న,దూది కట్ల రాధిక,గండ మల్ల రాజు,ఆశ వర్కర్లు,హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి వైద్య ఖర్చులకు గ్రామస్తులు సాయం

మంగపేట,సెప్టెంబర్ 23(నిజం న్యూస్) మానవత్వం చాటుకున్న తిమ్మంపేట గ్రామస్తులు ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన మండల ప్రసాద్ కళ్యాణి దంపతుల కుమారుడు రోహిత్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ కు వెళ్లడానికి డబ్బులు లేక రోహిత్ తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతుండగా విషయంతెలుసు కున్న గ్రామస్తులు వెంటనే పదివేల200రూపాయలు పోగు చేసి రోహిత్ తల్లిదండ్రులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామపెద్దలు, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కత్తి వెంకన్నను పరామర్శించిన కురవి మండల నాయకులు



కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 23: మహబూబాద్ జిల్లా కురవి మండలం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కొన్ని రోజుల క్రితం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తి వెంకన్న అనారోగ్యంతోని బాధపడుతుంటే హైదరాబాద్ హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయ్యి వచ్చిన సందర్భంగా వరామర్శించిన,మండల ప్రధాన కార్యదర్శి అవిరి మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తుకారం నాయక్,ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్,మండల నాయకులు శ్యామల శ్రీనివాస్,దైదభద్రయ్య,కురవి మండల యూత్ నాయకులు కొర్ని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23, (నిజం న్యూస్)గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అధికారులు త్వరగా వాటి సమస్యను పరిష్కరించాలని అన్నారు అదనపు కలెక్టర్. లెనిన్ వత్సల్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజావాణిలో రెవెన్యు 32, వ్యవసాయ శాఖ 09, మహబూబాబాద్ మునిసిపాలిటీ 11, గ్రామీనాభివృద్ధి 04 లతో పాటు వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన మొత్తం (133) దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణీ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, అడిషనల్ డి.ఆర్.డి.ఎ జయశ్రీ, సూపరిండెంట్ మదన్ మోహన్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మీ సేవా కేంద్రాల్లోని సమస్య పరిష్కారం

**- ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23,( నిజం న్యూస్)గత కొన్ని రోజుల నుంచిఎస్ డి సి సర్వర్ సమస్య వల్ల, మీసేవ సర్వీసెస్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయి.రెవెన్యూ కార్యాలయంలో మీసేవ నర్వాహకులుదరఖాస్తుదారులుఇబ్బందులకు గురి అయ్యారని, జూలై 10 నుండి సెప్టెంబర్ 12 మధ్య తేదీలలో వివిధ సర్టిఫికెట్ ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్‌లకు మీసేవ యాక్సెస్‌పై సాంకేతిక సమస్య ప్రభావం చూపిందని దీని వలన పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్‌ల బ్యాక్‌లాగ్ ఏర్పడిందని అట్టి సమస్య పరిష్కరించబడినదని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.దీన్ని పరిష్కరించడానికి ఈ ఎస్ డి మీసేవ పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్‌లను మీ సేవ కేంద్రం ఆపరేటర్స్ లాగిన్‌లకు తిరిగి పంపించటం జరిగిందని మరియు దరఖాస్తుదారులకు సూచనలతో కూడిన సమాచారాన్ని ఎస్ ఎం ఎస్ రూపంలో పంపించటం జరిగిందని దరఖాస్తుదారులు ఎక్కడైతే మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నారో అక్కడి మీసేవ కేంద్రానికి వెళ్లి సంబంధిత పత్రాలతో అప్లోడ్ చేయించుకోవాలని మీ సేవ ఆపరేటర్లు లు తప్పనిసరిగా పత్రాలను మళ్లీ అప్‌లోడ్ చేసి సమర్పించాలని సంబంధిత అధికారులు సమర్పించిన దరఖాస్తులను సమీక్షించి వాటిని ఆమోదిస్తారన్నారు. పునఃసమర్పణకు ఎటువంటి ఛార్జీలు ఉండవని సెప్టెంబర్ 13, 2024 తర్వాత దరఖాస్తులు సాధారణంగా ప్రాసెస్సేయబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సోమవారం మేనేజర్ బయ్యారం, గార్ల, డోర్నకల్ మండలాల లోని మీ సేవా కేంద్రాలలో ఆపరేటర్లు నిర్వహిస్తున్న ధరఖాస్తుల అప్ లోడ్ ప్రక్రియనుపరిశీలించారు.

## అక్రిడేషన్ తో సంబంధం లేకుండావర్కింగ్ జర్నలిస్టులందరికి డబుల్ బెడ్రూం లు మంజూరు చెయ్యాలి

ఏటూరునాగారం సెప్టెంబర్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో: వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్షత చూపకుండా, అక్రిడేషన్‌తో సబంధం లేకుండా ఇండ్ల జాగలు లేదా ఇండ్లు ఇవ్వాలనే ప్రధాన లక్ష్యంతోపాటు ఇతర సంక్షేమ పథకాల అమలు చేయడంతోపాటు అక్రమ కేసులను బనాయించరాదనే ఉద్దేశంతో డీజేఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట పట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అన్ని జిల్లా కేంద్రాలు,మండల కేంద్రాల్లో పాదయాత్రలు,వినతిపత్రాలు అందించే కార్యక్రమాన్ని ముమ్మరంచేయండి.ఇందుకుగాను కింది డీజేఎఫ్ తీర్మాన కాపీని ప్రింట్ తీసుకుని ఎవరి పరిధిలోవారుఅధికారులకు,నేతలకు వినతి పత్రాలు అందించవల్సిందిగా జాతీయ కమిటీ సూచన మేరకు రాష్ట్రకమిటీ ఆదేశం.మిత్రులంతా ఈ విషయంలో పట్టువదలకుండా పోరుబాట పట్టాల్సిందిగా పేరుపేరునా ప్రతీ సభ్యుడికి మనవి చేసుకుంటున్నాం.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



వేములవాడ, సెప్టెంబర్ 23, (నిజం చెపుతాం) వేములవాడ పట్టణం లోని మహాలింగేశ్వర గార్డెన్ లో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సమక్షంలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహ్మమద్ అక్రమ్ తో పాటు సుమారు 200 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక, కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించిన ఎంఎల్ఏ అది శ్రీనివాస్,

## రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలి

**- పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలి..**

**- ప్రజలకు ఇచ్చిన ఆరుగారంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి..**

**- రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి..**

**- బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న**



ములుగు,మంగపేట,సెప్టెంబర్, 23(నిజం న్యూస్)రైతుల పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతోపాటు, పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలని ములుగు జిల్లా టిఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న అన్నారు. సోమవారంజంపన్న మీడియాతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. రెండు సంవత్సరాల నుంచి దేశం నడిబొడ్డున రైతులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, రైతుల మీద అక్రమ కేసులు పెట్టడం తప్ప రైతుల యొక్క సమస్యలు పరిశీలించడంలో మోడీ విఫలమయ్యారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో రైతాంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి గతంలో కంటే ఈసారి బడ్జెట్లో రూ.19వేల కోట్లు తగ్గించారని కూలీల పట్ల కూడా మోడీ, ఎన్డీఏ ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు .రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రజలకు ఇచ్చిన ఆరు గారంటీలను అమలు చేయాలని, పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీని చేయాలని, రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో భూక్య రాజేష్, రాజేందర్ విరబైన ముదిరాజ్ , రాజు గంగపుత్ర, శ్రీను రెడ్డి , అజ్మీరా తులసి , కిషన్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ట్రైబల్ వెల్ఫేర్ ఆర్‌సిఓ అపిసును ముట్టడించిన ఎస్ ఎఫ్ ఐ గిరజన సంఘం నేతలు

**- ఎస్ఎఫ్ఐ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన గురుకుల కార్యాలయం ముందు ధర్నా.**

**- మంత్రి సీతక్క ప్రమేయంతో ములుగు జిల్లాకు తరలించాలనే కుట్రను వెనక్కి తీసుకోవాలి.**

**- అత్యధికంగామహబూబాబాద్ జిల్లా కేంద్రం లోనే 16 గురుకులాలు వున్నాయి ,ములుగు జిల్లాలో కేవలం 10 మాత్రమే వున్నాయి - పైగా ఇది మహబూబాబాద్ పార్లమెంటు కేంద్రం.**

**- మహబూబాబాద్ జిల్లా నుండి తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు - స్థానిక ఎంఎల్ఏ ,ఎంపీ తక్షణమే స్పందించాలి.**

**- గిరిజన శాఖ కు తక్షణమే గిరిజన మంత్రిని కేటాయించాలి. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్, కో కన్వీనర పట్ల మధు, సూర్యప్రకాష్. గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరి నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 23,( నిజం న్యూస్)మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎప్పటి నుండో కొనసాగుతున్న ఆర్ సి ఓ కార్యాలయం ములుగు జిల్లాకు తరలించాలని కొంత మంది ప్రభుత్వ మంత్రి అండదండలతో కుట్ర చేస్తున్నారని , తక్షణమే ఆ ఆలోచనను వెనక్కి తీసుకోవాలి అని,ఇప్పటికే ఐటిడిఏ ఆపీసు ములుగు దగ్గర్లో ఏటూరునాగారం లో వుందని,మళ్ళీ ఆర్ సి ఓ ఆపీసును ములుగు తరలించడం అంటే మహబూబాబాద్ జిల్లా ప్రాంత వాసులకు అన్యాయం చేయడమే అని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో కచ్చితంగా వుండాల్సిందే అని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన కార్యక్రమాలునిర్వహిస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ, గిరిజనసంఘంనేతలుచందు,తరుణ్,అన్వేష్,వినయ్, నితిన్ , అరుణ్, ప్రసాద్, కళ్యాణ్, సునీల్,సాగర్, సిద్ధార్థ,వీరన్న,తదితరులు పాల్గొన్నారు.


## ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కి పీసా కమిటీ లు కృషి చేయాలి. ఏపీవో జనరల్ కనక భీమ్ రావు



ఏటూరునాగారం సెప్టెంబర్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం : భారత రాజ్యాంగం 5 వ షెడ్యూల్ లోని ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కి పీసా కమిటీ లు కృషి చేయాలనీ ఐటీడీఏ ఏటూరునాగారం ఏపీవో జనరల్ కనక భీమ్ రావు కోరారు. సోమవారం రోజున ఐటీడీఏ సమావేశపు మందిరం లో పీసా జిల్లా కోఆర్డినేటర్ కొముురం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనసంప్రదాయాల బద్ధంగా గ్రామ సభలు నిర్వహించుకొనే అధికారం పీసా కమిటీ లకు ఉందన్నారు. గ్రామ సభ తీర్మాణాలను అమలు చేసే భాద్యత 29 ప్రభుత్వ శాఖల అధికారులకు ఉందన్నారు. కుల ఆచార సంప్రదాయాలను, హక్కులను, చట్టాలనుమరియురక్షించుకునే అవకాశం పీసా గ్రామ సభలకు ఉందన్నారు. పీవో ఉత్తర్వులును అనుసరించి ఏజెన్సీ లో అధికారులు పనిచేయాలన్నారు. అందరు కలిసి కట్టుగా పనిచేసి గిరిజన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆరో ఓ ఎఫ్ ఆర్ డిటి వెంకన్న, పీసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాల రావు, కార్యదర్శి వజ్జ రాజు, జిల్లా కమిటీ సభ్యులు, మండల భాద్యులు ఇర్ప రాజు, ఇండ్ల సమ్మయ్య, జోగ నరేంద్ర, పాయం రాకేష్, ఆలం రవి, అల్లెమ్ నవీన్, రంజిత్ కుమార్, 112 గ్రామ పంచాయతీ ల మొబిలైజర్లు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు గొల్లాల గుడి సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ఏటూరునాగారం(రామప్ప) సెప్టెంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: వెంకటపూర్ మండలంలోని రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు అభివృద్ధి పనులలో వేగం పెంచి , ఏరియా మ్యాపింగ్ సర్వే చేసి, బౌండ్రి పిల్లర్ ఫిక్స్ చేయాలని, కెనాల్ కు సంబంధించిన ఏరియా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంతకుముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒక టైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పైకప్పు, దెబ్బతిన్న శిఖరం, పైకప్పులో విక సించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వంసం అయినా శిల్పం ను పర్శిలించారు. దేవాలయం పూర్తి వివరాలు పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయములో ధ్వంసమైన శిల్పం, పువ్వు అన్ని డాక్యుమెంట్ చేయాలని, రాత్రి కాపలదారుని ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ అధికారి మల్లేశం, ఇర్రిగేషన్ డి ఈ రవీందర్, తహసిల్దార్ సదానందం, ఎంపి డి ఓ రాజు, ఆర్ ఐ, పంచాయితి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 23 (నిజం చెబుతాం) గూడూరు మండల కేంద్రంలో తోటకురి లచమ్మ అనారోగ్యంతో ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి జిల్లా కార్యదర్శి వా%శీ%క ు డో త ు కొమ్మాలు 75 కేజీ ల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంటు బీరం శ్రీపాల్ రెడ్డి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటిస్వామిమైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రసూల్ మండల కార్యదర్శి సుర గంగయ్య, మండల సీనియర్ నాయకులు రూప్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఏదుల ఆదినారాయణ, టౌన్ కార్యదర్శి సూర శీను, రాచర్ల నాగయ్య, నాగేల్లి వీర స్వామి, ఎండి షాజహాన్, కుటుంబ సభ్యులు , తోటకూరి యాకయ్య, తోటకూరి సోమయ్య, తోటకూరి శ్రీను, తోటకూరి అశోక్, తోటకూరి రవీందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం (ములుగు) సెప్టెంబర్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి దరఖాస్తుల జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతొ కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూపరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ - 34పెన్షన్లు - 6ఇందిరమ్మ ఇళ్ల - 2రుణాలు మంజూరు -6ఇతర శాఖలకు సంబంధించినవి - 25మొత్తం 73 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గలకారణాలు,పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణిని, సి పి ఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఏసీఎస్ ఆధ్వర్యంలో నూతన పెట్రోల్ పంపు ప్రారంభం



తొర్రూర్ సెప్టెంబర్ 23 (నిజం న్యూస్) తొర్రురు మండలం ,ఖానా పురం గ్రామ శివారు , ఊకల్ గ్రామ క్రాస్ వద్ద తొర్రురు పిఏసీఎస్ ఆధ్వర్యంలో నూతన పెట్రోల్ పంపు ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన లిపాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝూన్సి రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ ఝూన్సి రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు కేతినేని నిరంజన్ రెడ్డి, గంజి విజయ్ పాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వెంకట్ నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, పిఏసీఎస్ డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు,తదితరులు, పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పున ప్రారభం



**- ములుగు జిల్లా ప్రజలు సేవలు వినియోగించుకోగలరు.. హన్మకొండ పోస్టల్ సూపర్డెంట్ హనుమంత్.**

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా పోస్ట్ ఆఫీస్ లో ఆధార్సేవలుపునప్రారంభించినట్లు ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ తెలియచేసారు. ఈ కార్యక్రమం ను హన్మకొండ పోస్టల్ సూపర్డెంట్ హనుమంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ హనుమంత్ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలు కొత్త ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లో అడ్రెస్స్ తప్పులు సరిచేయుట, బయోమెట్రిక్ సరిచేయుట, మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయి కావున ములుగు జిల్లా ప్రజలు ఈ సదుపాయం వినియోగించుకోవాలని సూచిచ్చారు. ఈ కార్యక్రమం లో సబ్ పోస్ట్ మాస్టర్ ప్రశాంత్, సారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 23 సోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.మొత్తం 87 ఫిర్యాదులు వచ్చాయి.అనంతరం అదనపు కలక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటం పై నిర్లక్ష్యం వహించారాదని, ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# వెల్జాల్లో ఘనంగా పోషణ మాసం వారోత్సవాలలో సిడిపిఓ శాంతి రేఖ



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 23 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- ప్రాజెక్ట్ తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ సెక్టార్ లోని వేల్జల్ (3) అంగన్వాడి కేంద్రంలో పోషకార వారోత్సవాల్లో సిడిపిఒ శాంతిరేఖ మాట్లాడుతూ పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు చదువు చెబుతామని చెప్పారు అంగన్వాడీ కేంద్రాలు 1,2,3,లో సోమవారం పోషణ మాసం నిర్వహించారు.ఈ సందర్భంగా పౌష్టికాహారంలో లభించే కూరగాయలు ఆకుకూరలు ప్రదర్శించారు. అనంతరం వాటి గురించి వివరించారు పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని చెప్పారు గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలు కిషోర్ బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపిఓ సూచించారు. కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ రఘు సూపర్వైజర్ తిరుమల డాక్టర్ సైదమ్మ హెచ్. ఈ.ఓ ఆంజనేయులు సెక్రెటరీ ఎం. శరత్, అంగన్వాడీ టీచర్లు నస్రీన్ బేగం, వసంతలక్ష్మి, భూషణమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,తల్లులు, గర్భిణీలు, పాల్గొన్నారు

# తాడిచెట్టు ఎక్కి ప్రతి గీత కార్మికునికి సేఫ్టీ మోకులు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న



జనగామ జిల్లా సెప్టెంబరు 23 (నిజం చెప్తాం): లింగాల గణపురం మండలం సిరిపురం గ్రామంలో కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకుల ట్రైనింగు కె జి కె స్ బాల్నే వెంకట మల్లయ్య ఆధ్వర్యంలో సిరిపురం, జీడికల్, కళ్లెం, మాణిక్యపురం, నాగారం, గుమ్మడివెల్లి గ్రామాల నుండి వచ్చిన 40 మంది కల్లుగీత కార్మికులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లు ట్రైనింగ్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కుర్ర ఉప్పలయ్య, మండల అధ్యక్షులు బసవగాని మహేందర్ ఆధ్వర్యంలో ట్రైనర్స్ గూడ రవీందర్, బుసి గంపల సమ్మయ్య, మొలుగూరి సంతోష్ కుమార్ ,పోతుల ఆంజనేయులు, వడ్లకొండ వెంకటేష్,బస్వాగాని విట్టల్, బుషిగంపల కంట్లం, తాటిపాముల శ్రీధర్, కసబు పాండు, దుసరి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు,

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నిజం న్యూస్)జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్ లు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురి అయ్యే అవకాశ ఉంటుందని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనలూ నడపరాదనివాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదనిరాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్, ఆంజనేయులు వాహనదారులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**- శంకర సముద్రం రిజర్వాయర్ పూర్తి నిర్మాణం పనులకు త్వరలో రూపకల్పన**

**- అడ్వకేటుగా లక్షల వృత్తిని వదులుకొని ప్రజల లక్ష్యసాధన ఎమ్మెల్యే జిఎంఆర్ సేవలు**

**- పాలమూరు ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారు**

**- గృహజ్యోతి సబ్సిడి ధృవీకరణ పత్రాల పంపిణీలో మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 23 (నిజం న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులో భాగంగా మహలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు రూ 500లకే గ్యాస్ సిలిండర్ సబ్సిడి దృవీకరణ పత్రాలను సోమవారం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బిపిఆర్ గార్డెన్లో మహిళలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిఎంఆర్ ప్రసంగిస్తూ పాలమూరు ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలలో అమలులో మహిళలకు పెద్ద పీట వేస్తూ మహలక్ష్మి పథకం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా శ్రీకారం చుట్టారన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తక్షణమే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని , ప్రతి ఇంటికి 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు , నేడు సబ్సిడీ ద్వారా 500 కే గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా యావత్ భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. దేవరకద్ర ప్రజల సేవా నిమిత్తమై అడ్వకేటుగా లక్షలు సంపాదించుకునే జిఎంఆర్.. ప్రజల లక్ష్యసాధనకు పాలిటిక్స్ లోకి వచ్చాను అని అన్నారు. తెలంగాణలో ఎండిపోతున్న పంట భూములను సస్యశ్యామలం చేసేందుకు నూతన ప్రాజెక్టులు , కాలువలు , గొలుసు కట్టు చెరువులు వంటి వాటితో అభివృద్ధికి పునాది వేశారన్నారు. అందులో భాగంగానే శంకర సముద్రం ప్రాజెక్ట్ నిర్మాణం అసంపూర్తిగా నెలకొందని త్వరలోనే కనయపల్లె గ్రామ నిర్వాసితులందరికీ న్యాయం చేస్తూ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అనంతరం సీఎం సహాయ నిధి ఉండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను , కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో పాటు , మున్సిపల్ చైర్మన్ సుకేశిని , కమిషనర్ సూర్య కుమార్ , తాసిల్దార్ వెంకటేశ్వర్లు , కొత్తకోట ఎంపీడీవో , మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ ఎన్.జె బోయేజ్, కృష్ణారెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , సాక బాల నారాయణ కరుణాకర్ రెడ్డి , చర్లపల్లి శేఖర్ రెడ్డి , మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు జేఎం మిషేక్ , నరేందర్ సాగర్ , పెంటన్న యాదవ్ , బిసి సెల్ పట్టణ అధ్యక్షులు కరాటే శ్రీనివాసులు యాదవ్ , సుభాష్ , శ్రీకాంత్ , మాజీ సర్పంచులు , వార్డు మెంబర్లు , మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహం మంజూరుకు ఎమ్మెల్యే జిఎంఆర్ కు వినతి



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 23 (నిజం న్యూస్): కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహం మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందించారు. విద్య ఉన్నతికి కేంద్ర బిందువుగా మారుతున్న కొత్తకోట పట్టణానికి విద్యార్థులు చదువులు కొనసాగించుటకు ఆత్మకూరు అడ్డాకుల అమరచింత మదనాపురం వంటి ఊర్లో నుండి బస్సుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటూ చాలామంది విద్యార్థినీ విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారని అట్టి సమస్య సాధనకు ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ పట్టణంలో ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్.జె బోయేజ్ , కృష్ణారెడ్డి , రవీందర్ రెడ్డి , మైనార్టీ నాయకులు అలిమ్ , సుభాష్ , మోహన్ రెడ్డి , కదిరే సాయిల్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ఏ మేరకు అమలు అవుతున్నాయి

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్మల్ అయ్యన్న**

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 23 (నిజం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అవుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 11వ వార్డు ఇన్చార్జ్ నారమన్ అయ్యాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బిపిఆర్ గార్డెన్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో లక్ష రూపాయలతో పాటు ఆడపడుచులకు తులం బంగారం ఎన్నికల హామీ ఏమైందన్నారు. వర్షాకాలం పూర్తవుతున్న ఇంతవరకు రైతుల ఖాతాలో రైతు బంధు అమలుకు నోచుకోలేదని..రాష్ట్రంలో అరకొరగా రైతు రుణమాఫీ అమలు చేసి పూర్తిగా రైతులను ఉద్ధరించినట్లుగా ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవ చేస్తూ.. హైడ్రా పేరుతో పేదల గుడిసెలను నెల్లమట్టం చేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల ముందు పేదల మధ్యతరగతి కుటుంబాల అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్న ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ , విద్యార్థి యువ వికాసం'తోపాటు విద్యార్థులకు విద్యా భరోసా కార్డు ఇస్తామని ఇంతవరకు ఎలాంటి స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు రాష్ట్రంలో ఏ మేరకు అమలుచేస్తారనేది అందరి మదిలో ప్రశ్నార్థకంగా మిగిలిందని అన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి



ఊరుకొండ న్యూస్ సెప్టెంబర్ 23(నిజం చెప్తాము ) ఊరుకొండ మండల కేంద్రంలో కాల్యతాండ రాచార్ల పల్లి గ్రామానికి చెందిన పాత్లావత్ అనసుజ శంకర్ నాయక్ గారి రెండవ వర్ధంతి జ్ఞాపకార్ధంగా వారి కుమారులు పాత్లావత్ పవన్ నాయక్ పాత్లవత్ ప్రశాంత్ నాయక్ లు ఊరుకొండ మండల కేంద్రంలో స్టేజి దగ్గర ద్విచక్ర వాహన చౌదకులకు వారి క్షేమం కోసం హెల్మెట్ ధరించి క్షేమంగా ఉండాలని హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, గిరి నాయక్,మరియు ఎఎస్ఐ నర్సింలు, మండల నాయకులు మేకల శ్రీనివాసులు,ఓర్సు ఆంజనేయులు, బాలు నాయక్,లక్మారెడ్డి,సందీప్ కుమార్, మోతీలాల్ నాయక్, రాజు నాయక్,వెంకట్ రెడ్డి, రవి నాయక్,మరియు వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో 2 కోట్ల 90 లక్షల వ్యయంతో సి ఆర్.ఎం.పి సిసి రోడ్డు పనుల శంకుస్థాపన

**- 45 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23( నిజం న్యూస్ ) చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణ్పురి మెయిన్ రోడ్డు టర్నింగ్ పాయింట్ హెూటల్ నుండి టీచర్స్ కాలనీ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల పొడవు సుమారు 2 కోట్ల 90 లక్షల వ్యయంతో సిఆర్ఎంపి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,అదేవిధంగా చిల్కానగర్ గవర్నమెంట్ స్కూల్ పక్కన పాండు వీధిలో అదేవిధంగా మస్జిద్ వీధిలో నూతన సిసి రోడ్లను, ఉప్పల్ గౌడ సంఘం స్మశానవాటికలో కాంపౌండ్ వాల్, గేట్, బోరుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది,అనంతరం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత మూడు సంవత్సరాల నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజల సౌకర్యార్థం దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్లో ప్రణాళికా బద్ధంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు, అదేవిధంగా ఇందిరానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో బ్లైండ్ కరవ్ కూడా రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు సౌకర్యార్థంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా ప్రజల అభ్యర్థన మేరకు పలు వీధుల్లో సీవరేజ్ లైన్లు సిసి రోడ్ల పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డివిజన్ ని ప్రణాళిక బద్ధంగా ముందుచూపుతో పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని అభినందించారుటిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అభివృద్ధిలో వారి సహకారం నిధుల సేకరణలో వారు చిలుకానగర్ డివిజన్ పై ప్రత్యేక చొరవ చూపించి చిలక నగర్ డివిజన్ కి పెద్ద పీఠం వేస్తున్నందుకు మరొక్కసారి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారుకార్యక్రమంలో ఈ ఈ నాగేందర్, ఏ ఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీబీ నరసింహ, ఎదుల కొండల్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, కోకుండా జగన్, పల్లె రాజ్ కుమార్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్, పిట్టల నరేష్, ఈరేలి రవీందర్ రెడ్డి, జల్లి మోహన్ , ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, బాల్ రెడ్డి , రామాంజనేయులు, పరమేష్, రమేష్ గౌడ్, బలరాం, యాదగిరి ,పోచయ్య, బాలేందర్ ఎండీ షఫీ ,ఎండీ హనీఫ్,ఎండీ గౌస్, నర్సింగ్ నేత,కుమార్, తిరుపతి, బొమ్మల శ్రీకాంత్, ప్రవీణ్, అబ్బో భాయ్, సుందర్, మహమ్మద్ ,బాబా, రాజు, మహిళ నాయకురాలు షేనాజ్, అనసూయ, కాలనీ గౌడ సంఘం అసోసియేషన్ సభ్యులు బజార్ జగన్, సూపర్ కృష్ణ,రంగ భాస్కర్ నవీన్ బింగి జగదీష్, పాండు, అల్తాఫ్, వికాస్, శివరామరాజు, రాజు యాదవ్, వివిధ పార్టీ నాయకులు దాసరి కృష్ణ, బురుగుల రమేష్, బాలచందర్, సింగ్ ఈ స్వామి యాదవ్, డాక్టర్ అశోక్, చోటే, బస్తీ వాసులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేత



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 ( నిజం న్యూస్) ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి బహుమతులు అందించారు. మాతృభూమికి, జాతీయ నాయకులకు, దేశ సరిహద్దుల్లో సైనికులకు కృతజ్ఞతలు అనే అంశాలపై ఇంగ్లీష్, తెలుగు మీడియం లలో వేర్వేరుగా ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఈ మేరకు పోటీల్లో పాల్గొని శ్రీ హంసవాహిని, కృష్ణ గోకులం, శ్రీసాయి స్కూల్ కు చెందిన ఎల్లప్ప, మహేందర్ నాయక్, సోను రాథోడ్, లావణ్య, భాను, మీనాక్షి, దీపిక, అర్పిత, నితిన్ కుమార్ లు చక్కటి ప్రతిభ చూపి నగదు పురస్కారాలకు ఎపికయ్యారు. ముచింతల్ లో వీరికి స్వయంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రలు అందించి అభినందించారు. కార్యక్రమంలో తస్మా జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి రాజేష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ, సుజాత, నమ్రత పాల్గొన్నారు.

# కుషాయిగూడ హెూల్ సేల్ కాంటా లకు శాశ్వత స్థలం కేటాయింపుకు చర్యలు

**- కలెక్టర్ తో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి,**

**- జడ్సీ దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి బొంతు శ్రీదేవి యాదవ్,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23,( తెలంగాణ పత్రిక )కాప్రా సర్కిల్ లోని కుషాయిగూడ హెూల్ సేల్ కాంటాలకు ఇతర వ్యాపారులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మార్కెట్ పై మూడు దశాబ్దాలుగా ఆధారపడి జీవిస్తున్న హెూల్ సేల్ వ్యాపారులకు నష్టం లేకుండా ప్రత్యామ్నాయం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఏకంగా సిఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ఇదే విషయమై జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగింది. ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కేటాయించాలని కూడా కలెక్టర్ కూ ఆదేశించారు.ఇదే విషయంలో కూరగాయల మార్కెట్ హెూల్ సేల్ వ్యాపారులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ని కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో పరమేశ్వర్ రెడ్డి బొంతు శ్రీదేవి యాదవ్ సమక్షంలో వ్యాపారులు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ ను కలిశారు. కూరగాయల హెూల్ సేల్ వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జడ్సీ త్వరలోనే సమస్యను పరిష్కరించనున్నట్టుగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోహెూల్సేల్ కాంట సభ్యులు పుప్పాల వెంకన్న, శ్రీనివాస్, నరేష్ కుమార్, రమేష్, నందిమ్, హరిచరణ్, రాజు రాఘవేందర్ పాల్గొన్నారు..

## లక్నో పట్టణంలో అభివృద్ధి పనులను స్టడీ చేస్తున్న రామంతపూర్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23,( నిజం న్యూస్) సోమవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మేయర్ గద్వాల విజయలక్ష్మి స్టడీ టూర్ లో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ను వారి కార్యాలయంలో మర్యాదపూకంగా కలిశారు ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ లక్నో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్లకు వివరించారు కార్పొరేటర్లకు సాదరంగా ఆహ్వానం పలికిన ముఖ్యమంత్రి అందరిని శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**


మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23,( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం జనప్రియా ఆరెంజ్ ప్రతిష్ఠ కాప్రా డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి తో కలిసి 72 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ డీజీమ్ సతీష్ ఏ ఈ రోహిత్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ఇంద్రయ్యా, శ్రీకాంత్, బద్రుద్దీన్ , కొండల్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మాతృమూర్తిని పరామర్శించిన బీసం చెన్నకేశవరెడ్డి



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 23 (నిజం న్యూస్): దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాతృమూర్తి వరలక్ష్మమ్మ గుండె సంబంధిత సమస్యతో మహబూబ్ నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను కొత్తకోట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బీసం చెన్నకేశవరెడ్డి మాతృమూర్తిని పరామర్శించి వారి యోగక్షేమం అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమ అభివృద్ధికి అందరి ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసి మీ బిడ్డ ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులతోపాటు ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. నలుగురి మేలుకోరే మి జీవితంలో మరో నాలుగు కాలాల పాటు మీ బిడ్డల వెంకటేశ్వర్ రెడ్డి అందించు ప్రజా సేవలను మీరు చూస్తారని భగవంతుని మనస్ఫూర్తిగా కోరినట్లు పేర్కొన్నారు. పరమర్శించిన వారిలో వెంకటేష్ రెడ్డి , బీసం చెన్నకేశవరెడ్డి , కవిందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కల్లు దుకాణాలపై తనిఖీలు చేయడం లేదు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 23 మనసు ప్రశాంతత కోసం కల్లు తాగడానికి దుకాణాలకు వస్తున్న కల్లు ప్రియుల గుండెలు గుబులు మంటున్నాయి కల్లు సీసా లో దర్శనం ఇస్తున్న ఒక్కసారిగా భయపడుతున్నారు సిస లో చెత్త చెదారం చూసుకోకుండా కల్లు నింపడం అవే సీసాలను ప్రజలకు సరఫరా చేస్తున్నారు కల్లు తాగేటివారు వాటిని గమనించకుండా తాగుతే ఇక పరిస్థితి అంతే సంగతి జిల్లాలో వరుసగా ఇలాంటి ఘటనలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్న సంగతి ఇది ఎక్స్ జ్ శాఖ అధికారులు మాత్రం మాకేం సంబంధం లేదు అన్నట్టుగా కళ్ళు మూసుకోవడంపై ప్రజల నుంచి తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్




శేరిలింగంపల్లి, 23 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - తెలంగాణ రాష్ట్రంలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం ముందంజలో ఉండాలని కోరిన రవికుమార్ యాదవ్ ప్రతి బూత్ లో 300లకు తగ్గకుండా సభ్యత్వ నమోదు చేపట్టి మరియే ఇతర పార్టీలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీకి ఎదురులేకుండా చూడాలని కార్యకర్తలను కోరారు. ఈరోజు ఆల్విన్ కాలనీ డివిజన్ ,తులసి నగర్, ధరణి నగర్ ,ఆల్విన్ కాలనీ ఫేస్2,బూత్ స్థాయిలో కంటెస్టెడ్ కార్పొరేటర్ సురభి రవీందర్ రావు , డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళుతూ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా నియోజకవర్గంలో చేపట్టాలని,ప్రతి డివిజన్లలో బూత్ స్థాయి నుండి నమోదు చేపడుతూ రెండు లక్షల మందిని సభ్యులను నమోదు చేయించాలని సూచించారు, ఈ నమోదు కార్యక్రమము ద్వారా మనకు ప్రజలతో సత్సంబంధాలు పెరుగుతాయని సూచిస్తూ నమోదు కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు, ప్రతి బూత్ నుండి 300 మందికి పైగా సభ్యులను నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామరాజు, నరసింహా చారి,కుమార్ యాదవ్ ,రామ్ రెడ్డి ,శ్రీనివాసులు, చారి, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ నరసింహారెడ్డి, రాయల్, రఘు, రమేష్, శివ, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. చెగ్యం గ్రామ భూ నిర్వాసితులు

**- కమిషన్ లు లెనిదే బి.ఆర్.ఎస్ నాయకులు పని చేయరు**
**- సవాల్ ను స్వీకరిస్తున్నాం చర్చకు రండి**
**- మాజీ ఎంపీటీసీ తిరుపతి**
**- 25 కోట్ల నష్ట పరిహారాన్ని కుదించి 18 కోట్లకే పరిమితం చేసిన ఘనత మాజీ మంత్రి కొప్పులది**




వెల్గటూర్ సెప్టెంబర్ 23(నిజం చెపుతాం )వెల్గటూర్ మండలం చెగ్యం గ్రామంలోని భూ నిర్వాసితులకు రావాల్సిన నష్ట పరిహారాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో 18 కోట్ల రూపాయలను తీసుకురగా దానిపై కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ప్రభుత్వంపై, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వాక్యలు చేశారు. దానికి బదులుగా చెగ్యం గ్రామస్థులు మాట్లాడుతూ కమిషన్ లు లేనిది బి.ఆర్.ఎస్ నాయకులు పని చేయరు అని జీవోను మీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పది సంవత్సరాల నుండి నష్ట పరిహారం ఎందుకు రాలేదు అని చేగ్యాం మాజీ ఎంపీటీసీ ప్రశ్నించారు. మీ సవాల్ ను స్వీకరిస్తున్నాం అని బహిరంగ చర్చకు సిద్ధం అని అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ రంగు తిరుపతి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో 18 కోట్ల రూపాయల జీవోను జారీ చేసిన , పది సంవత్సరాల పాటు చేగ్యాం ముంపు గ్రామానికి నిధులు ఎందుకు విడుదల చేయలేదని , అసలు ముంపు గ్రామానికి రావాల్సిన 25 కోట్ల నష్ట పరిహారంను తరిగించి18 కోట్ల కు ఎందుకు జీవోను విడుదల చేశారని ప్రశ్నించారు. ఒకసారి జీవోను పాస్ చేశక దానిని మళ్ళీ తిరిగి సరి చేయరాదని మిగిలిన 10 కోట్ల రూపాయలు కూడా మేము ఇప్పిస్తామని తెలిపారు. మీరు ఇవ్వలేని 18 కోట్ల రూపాయలను మా ప్రభుత్వ హయాంలో ఇచ్చినందుకు మీరు క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తారా...అని అన్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు కేవలం రాజకీయ సౌలభ్యం కోసమే పది సంవత్సరాలు ముంపు గ్రామ బాధితులకు నష్టపరిహారం ఆపారని , 126 కుటుంబాలకు 20 వేల నుండి 40 వేల రూపాయల వరకు లంచాలు వసూలు చేశారని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నందయ్య అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్లోబల్ ప్రచారాలు మేము చేస్తలేము అని , గత పది సంవత్సరాలుగా మా నష్ట పరిహారం రాకపోవడం బి.ఆర్.ఎస్ నాయకుల పనే అని , గతంలో చేగ్యాం ముంపు బాధితులు వందల సార్లు క్యాంప్ ఆఫీస్ ల చుట్టూ తిరిగినా పరిహారం అందలేదని , బి.ఆర్.ఎస్ నాయకులు ప్రతి ఒక్కరి దగ్గర లంచాలు వసూలు చేశారని, మేము సమయభావంతో ఉన్నాం కాబట్టి విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ చొరవతో నష్ట పరిహారంను ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే విడుదల చేశారని అన్నారు. ఇప్పుడికైన విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరీ నీ ఏకవచనంతో పిలిస్తే , తప్పుగా మాట్లాడితే మేము ఊరుకోమని మీ సవాలును స్వీకరిస్తున్నాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలందర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదారి రమేష్, సందీప్ రెడ్డి, మెరుగు నరేష్, శ్రీకాంత్ రావు, బందెల ఉదయ్, కూసా లక్ష్మణ్,గెల్లు శ్రీనివాస్,గాజుల విజయ్, పంజాల తిరుపతి, వేముల ప్రవీణ్, మోటాపలుకుల తిరుపతి దావుల శేశి,ఎనగందుల నరేష్, రాజన్న,చెగ్యం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్నో మున్సిపల్ కమిషనర్ తో భేటీ అయిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, 23 సెప్టెంబర్ (నిజం చెపుతాం ) :- అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా, ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోకు వెళ్లిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు మరియు నగర మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మితో కలిసి, ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లక్నో మున్సిపల్ కమిషనర్తో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో, హైదరాబాద్ నగరానికి సంబంధించి అమలు చేయగల అభివృద్ధి పనులపై చర్చ జరిగింది.లక్నో నగరంలో ఉన్న సాఫల్యమైన మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యక్రమాలు, మరియు అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఎలా అమలు చేయవచ్చోనని అభిప్రాయాలు సేకరించారు. ముఖ్యంగా, పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం నిర్వహణ, శునక నియంత్రణ, మరియు రహదారుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది.ఈ అవగాహనతో, హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడం, మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యాచరణ రూపకల్పన చేయబడుతుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.

## కొండకల్ శంకర్ గౌడ్ కు నివాళి..



శేరిలింగంపల్లి, 23 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - ఈరోజు అనగా 23/09/2024 న తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారులు, అప్పటి శేరిలింగంపల్లి ఇంచార్జ్ , తన రాజకీయ గురువులు కీర్తిశేషులు శ్రీ కొండకల్ శంకర్ గౌడ్ అన్న 10 వ వర్ధంతి సందర్భంగా నేడు ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా .ఈ కార్యక్రమం లో అంజమ్మ ,దార్గుపల్లి నరేష్ ,రమేష్ గౌడ్ ,అనిల్ సింగ్ ,తిరుమల్లేష్ ,ఖాదర్ ఖాన్ , తాహెర్ ,మాధవి , సుగుణ ,బురాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వాల ఆర్థిక విధానాల్లో మార్పు రావాలి

**- పేద కార్మికులకు రాయితీలు ఇవ్వాలి.**
**- మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్.**




మహేశ్వరం, సెప్టెంబర్ 23 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రభుత్వాల ఆర్థిక విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని , పేదలకు కార్మికులకు రైతులు రాయితీలు ఎందుకు ఇవ్వడం లేదని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు అన్నారు. సోమవారంఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో భాగంగా తుక్కుగూడ లో ఏఐటీయూసీ దత్తు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్ లో మన ఆర్థిక లాభాల కోసమా, ప్రజల కోసమా అనే అంశంపై జరిగిన సమావేశంలో ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి శక్తులకు ఆదాయాన్ని పెంచాలని అది కాకుండా ఉత్పత్తులను పెంచడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించలేము అని ఆయన తెలిపారు. ప్రజల దగ్గర కార్మికుల దగ్గర కొనుగోలు శక్తి లేకపోతే పారిశ్రామిక ఉత్పత్తులను ఎవరు కొనుక్కోవాలని ఆయన ప్రశ్నించారు.ఏఐటీయూసీ ప్రారంభించిన నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆర్థిక పోరాటాలు, వర్గ పోరాటాలు నిర్వహిస్తున్నదని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెట్టి పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చే విధంగా తమ యొక్క ఆర్థిక విధానాలను మార్చుకుంటున్నాయని ఆయన విమర్శించారు.ప్రభుత్వాల ఆర్థిక విధానాలలో మార్పు రాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత మాత్రం అభివృద్ధి కాలేదని ఆయన తెలిపారు. పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలు పేదలకు కష్టజీవులకు కార్మికులకు ఎందుకు రాయితీలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ తీసుకొచ్చిన కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలు భారతదేశ ఆర్థిక విధానానికి గొడ్డలి పెట్టు లాంటివని ఆయన అన్నారు. కార్పొరేట్లకు మాత్రమే ఉపయోగపడే చట్టాలను తేవడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ, గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రత్నాకర్ రావు, ప్రేమ, పావని, పల్లా దేవేందర్ రెడ్డి , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, జిల్లా కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, చంద్ర యాదవ్, సామెడి శేఖర్ రెడ్డి , హరి సింగ్ నాయక్, మల్లేష్, నరసింహారెడ్డి, వెంకన్న, శ్రీను, మహేశ్వరం మండల అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట కాంగ్రెస్ అభయహస్తం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-మహిళల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం..**
**- రూ.500 లకే సిలిండర్ అందిస్తాం**
**- కొత్తూరు మున్సిపాలిటీలో 1,454 మందికి అభయ హస్తం బాండ్ల అందజేత**



షాద్ నగర్ (నిజం న్యూస్ )పేదల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం ఓ గొప్ప అభయహస్తమని, ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలం కొత్తూర్ పాత మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంగణంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా రూ.500 లకు వంట గ్యాస్ పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. అదేవిధంగా 1454 మందికి అవయహస్తం బాండ్లను అందించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలుచేస్తామని తెలిపారు. ప్రతి పక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో గొప్ప విప్లవత్మకమైన మార్కులను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు. సంక్షేమం నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీలో 1,454 మందికి అభయ హస్తం బాండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నేత హరినాథ్ రెడ్డి, జగన్, అపారెడ్డి గూడ మల్లేశ్ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.



**- ఎంపీడీవో శైలజ రెడ్డి.**

మహేశ్వరం, సెప్టెంబర్ 23 నిజం, న్యూస్ ప్రతినిధి:పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని గడికోట ప్రాంగణంలో స్వచ్ఛ తా హి సేవ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల చేత మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ నిర్వహించారు. స్వచ్ఛత గురించి పిల్లలకు మరియు మహిళలకు అవగాహన కల్పించా రు. అనంతరం అందరితో స్వచ్ఛత గురించి ప్రతిజ్ఞ చెపిస్తూ మన ఇల్లు, మన వీధి, మన గ్రామం పరిశుభ్రం గా ఉంచుకోవాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రత ఉంటే అంటురోగాలు దూరంగా ఉంటాయని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ అంటూ రోగాలు సంభవించకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎపీఓ పరిమళ, పంచయతి సెక్రటరీ , సిబ్బంది, స్కూల్ టీచర్స్ మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# ఐక్సోరా మరో ఈస్ట్ ఇండియా కంపెనీ సామెల్ కార్తీక్



శేరిలింగంపల్లి, 23 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - లూకేఫ్ మాటున లూటీ చేస్తున్న బీహారీ అభిషేక్ నాథ్ ఆగడాలను అరికట్టాలి అంటున్న భాదితులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అనేక చోట్ల లూ కేఫ్ పేరుతో ఐక్సోరా కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రీ ఫ్యాబ్రికేటెడ్ మెన్ ఉమెన్ టాయిలెట్ ఏర్పాటు చేస్తామని టెండర్ తీసుకొని ఎటువంటి సదుపాయాలు లేకుండా, అనుమతులు లేకున్నా ఇష్టా రాజ్యంగా వ్యవరిస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న అభిషేక్ నాథ్. వ్యాపారం కోసం వచ్చి స్థానికులను భయబ్రాంతులకు గురి చేస్తున్నాడు అని బాధితులు తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి టెండర్, అభిషేక్ నాథ్ పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించేలా కార్యాచరణ చేపడు, బాధితులకు, స్థానికులను అండగా ఉంటామని పత్రిక సమావేశంలో తెలియజేసిన 106 శేరిలింగంపల్లి కంటెస్ట్ కార్పొరేటర్ స్యామల్ కార్తీక్. ఈ కార్యక్రమంలో పలువురు భాదితులు, వివిధ సామాజిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్థానం కల్పించాలి

## - దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం..



మాడ్గుల సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం): దివ్యాంగుల సంఘం తరఫున మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,రంగారెడ్డి జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు బొడ్డు శంకర్ కు ఆమనగల్ మార్కెట్ కమిటీలో వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని మాడ్గుల మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో యాచారం సత్యనారాయణ గౌడ్,ఎమ్మె గణేష్ పాల్గొన్నారు.

# ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు పొడిగింపు

చేవెళ్ల, సెప్టెంబర్ 23 (నిజం న్యూస్) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీలో 2024 – 25 విద్యాసంవత్సరం బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 30 వరకు గడువు పొడిగించినట్లు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్. కాంచనలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఒకేషనల్, ఐటీఐ డిప్లొమా, ఓపెన్ ఇంటర్ అర్హత కలిగి ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9908640914 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి

## - మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతుల కార్యక్రమ ప్రారంభంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, సెప్టెంబర్ 22 (నిజం న్యూస్) : ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మిషన్ భగీరథ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి మనిషి బతకడానికి నీరు అవసరమని, అలాంటి మంచినీరు ప్రజలకు అందిస్తే ఆదాయం ఇచ్చిన వారమవుతామని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ప్రత్యేకమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. మిషన్ భగీరథలో పని చేయడం ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం కలిగిందని సహాయకులు గర్వంగా ఫీలవ్వాలన్నారు. సహాయకులకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తారని, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీ, ఇతర సమస్యలుంటే సహాయకులు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. మిషన్ భగీరథ సహాయకులకు పంచాయతీ అధికారులు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, రూరల్ వాటర్ సప్లై ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ రాజేశ్వర్, డీఈ హారిక, డివిజన్ ఏఈలు గీత, స్రవంతి, గంగ, చంద్రమోహన్, ఆయా గ్రామాల మిషన్ భగీరథ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు




లోకేశ్వరం సెప్టెంబర్ 22(నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని ఏడ్దూర్ పొట్ పెళ్ళి గ్రామంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ పటేల్ మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకొని సోమవారం బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే శ్రీమాన్ శ్రీనివాస్ ఎద్దూర్ పొట్ పెళ్లి గ్రామానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ భోజన్న , బిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు దిగంబర్, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, బి ఆర్ ఎస్ యువ నాయకులు అనిల్, అశోక్,దివాకర్, అర్షముత్యం,మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో వెలుగు చూస్తున్న చిత్రవిచిత్రాలు..

## - తప్పుల తడక..?
## - ఎవరు పట్టించుకోరు..
## - వార్డుల్లో భార్యభర్తలను విడదీశారు..
## - గ్రామాలు విడిపోయినా.. జాబితాలో నమోదై ఉన్న పేర్లు..
## - పెళ్లయిపోయి ఏళ్లు గడిచినా.. లిస్టు నుండి పేర్లను తొలగించని అధికారులు..
## - స్పందించాలని ప్రజల సూచనలు..

టేకులపల్లి సెప్టెంబర్ 23 (నిజం చెబుతాం న్యూస్)టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రామస్తులే కాబట్టి ఎవరు ఎక్కడున్నారో వారికి తెలుసని, ఓటర్ల సవరణ జాబితా చిట్టాని వారి చేతుల్లో పెట్టి పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యత అయిపోయిందని అనుకుంటున్నారు. దాంతో పూర్తి స్వతంత్రంగా భావించిన కారోబర్లు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై హిస్టారితిన వ్యవహరించి ఓటరు జాబితాను తప్పుల తడకగా మారుస్తున్నారు. భర్త ఒకచోట భార్య మరోచోట, నివసించే ఇల్లు ఒకచోట, ఓటు హక్కు కలిగిన వార్డు మరోచోట, పెళ్లి చేసుకుని వేరే గ్రామానికి వెళ్లిపోయి సంవత్సరాలు గడిచినా, పుట్టిన గ్రామంలో ఓటరు జాబితాలో నుండి తీసివేయలేని పేర్లు, చనిపోయి నా



పేర్లను తొలగించలేదు. పెళ్లి చేసుకొని మరో గ్రామంలో నివాసముంటున్నప్పటికీ 10 సంవత్సరాలుగా పుట్టిన గ్రామంలోనే ఓటు వేస్తున్న వైనం, ఒకే ఇంటిలో, ఒకే కుటుంబంలో, నివసిస్తున్న వ్యక్తులు మూడు లేదా. నాలుగు వార్డులలో పేరునమైదై ఉండడం, ఒక్కరికి, రెండు లేదా మూడు ఓట్లు కలిగి ఉండడం, ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా, రెండా.. అనేక తప్పులతో ఓటర్ లిస్టు జాబితా నమోదయి ఉన్నది, ఇది అధికారులరూ. అవగాహన రాహిత్యమా ప్రజలకు అర్థం లేదు. రాబోతున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆయా గ్రామాలలో ఉన్న లీడర్లు పంచాయతీ కార్యదర్శులను, కారోబర్లను ప్రసన్నం చేసుకొని తమకు అనుకూలంగా ఓటరు జాబితాను నమోదు చేస్తున్నట్లు సమాచారం, గ్రామంలో ఎక్కడికక్కడ నివాసం ఉంటున్న వారిని వార్డుల వారీగా డివైడ్ చేసి ఓటు వేసేందుకు సౌలభ్యం కల్పించి సహకరించాల్సిన అధికారులు, జాబితాను తప్పులతడకగా మార్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఓటరు జాబితాలో పొరపాట్లను సరి చేసుకునే అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించకుండా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలలో వార్డుల వారీగా ఓట్ల సవరణ చేయాలని, ప్రభుత్వాదేశాలు జారీ చేసినప్పటికీ జాబితాలో తప్పులు సరి కావడం లేదు. దీంతో గ్రామాలలో జరగబోయే ఎన్నికలకు డబల్ డబల్ త్రిబుల్ ఓట్లు వేసి అక్రమ ఓటింగ్కు పాల్పడే అవకాశం కల్పించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి క్షేత్రస్థాయిలో జాబితాను సరి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇల్లందు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం

ఇల్లందు సెప్టెంబర్ 23 (నిజం న్యూస్) ఇల్లందు మున్సిపాలిటీ లోని పలు సమస్యలు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు పట్టణం స్థానిక ఎస్ఎస్ గార్డెన్స్ నందు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ యొక్క సమావేశంలో ఇల్లందు మున్సిపాలిటీ సంబంధించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనలతో మంత్రి దృష్టికి మరియు అధికారుల దృష్టికి ఎనిమిది ముఖ్యమైన సమస్యలు తెలియజేసిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు 76 జి ఓ ల్లందు పట్టణ పరిధిలో మూడు పర్యాయాలు 76 జీవో సంబంధించి అప్లై చేసినప్పటికీ రెవెన్యూశాఖఅధికారులు పట్టాలుఇవ్వడంలేదన్నారు రెవెన్యూ మంత్రి ఇక్కడే ఉన్నారు కాబట్టి ఇల్లందు పట్టణంలో దయచేసి ఇండ్ల పట్టాల పై మంత్రిగారు దృష్టి సారించి ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని కోరారు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు గురించి ఇల్లందు మున్సిపాలిటీకి గత ప్రభుత్వం 240 డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేసినప్పటికీ నేటి వరకు వాటి బేస్మెంట్ స్థాయి వరకే పూర్తయిందని వాటిని అధికారులు దృష్టి సారించి త్వరగాతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందజేయవలసిందిగా కోరారు 3. ఆర్ ఎన్ ఆర్ కాలనీలోని గిరిజన భవన్ 2018 నాడు అప్పటి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గిరిజన భవన్ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు తాళాలు కూడా తీయని పరిస్థితిలో ఉందని అధికారులు దృష్టి సారించి దాని ఉపయోగం లోకి తీసుకురావాలని మంత్రి గారికి దృష్టికి తీసుకువెళ్లారుపూర్తి అయినా పేదలకు అందని రాజీవ్ గృహకల్ప గృహాలు ఏనాడో పూర్తి అయిన రాజీవ్ గృహకల్ప గృహాలు



ఇప్పటివరకు ఏ ఒక్కరికి కేటాయించలేదు ఎవరికి కేటాయించకపోవడం కారణంగా రాజీవ్ గృహకల్ప లోని గృహాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారాయని అధికారులు దృష్టి సారించి వెంటనే రాజీవ్ గృహకల్ప లోని గృహాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మంత్రి దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు మున్సిపాలిటీకి సేకరించిన భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఇల్లందు మున్సిపాలిటీ చరిత్రలో ఏ పాలకవర్గం చేయని ఘనత మా పాలకవర్గం చేసిందని తెలిపారు ఇల్లందు మున్సిపాలిటీ సుమారు 30 నుండి 40 ఎకరాల అన్యాక్రాంత భూమిని సేకరించామని తెలియజేశారు సేకరించిన భూమిని పరుల పాలు అవ్వదని అసలే 1/ 70 యాక్ట్ ఉన్న ఏరియా అని ఉన్న కొంత భూమిని కూడా కాపాడుకొని మున్సిపాలిటీకి ఉపయోగించాలని తెలియజేశారుమిషన్ భగీరథఇల్లందు మున్సిపాలిటీ



పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నప్పటికీ కొన్ని కొన్ని వార్డులలో పైపులు వేయడానికి తవ్వి అవి అంతే మిగిలిపోయి ఉన్నాయని 22 వ వార్డ్ వాటర్ ట్యాంకు కూడా పూర్తి కాలేదని వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారుజెకె కాలనీ లో వున్న లైబ్రేరినీ వెంటనే వాడకం లోకి తీసుకుని రావాలని మంత్రి మరియూ అధికారుల ను కోరడం జరిగింది డి ఎం ఎఫ్ టి నిధులు విడుదల అయినప్పటికి పనులు నిదానంగా నడుస్తున్నాయి అని వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారుకార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ రాష్ట్ర టీజీఐడీసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారు ఎస్పీ గారు మహబూబాబాద్ కలెక్టర్ గారు జిల్లా యంత్రాంగం అంతా పాల్గొన్నారు

# మండలంలో అరాకోర వసతుల మధ్య అంగన్వాడీలు...

## - కొన్నిచోట్ల అద్దె భవనాలను నిర్వహణ మరికొన్నిచోట్ల ప్రభుత్వ పాఠశాల ఖాళీ - గదుల్లో నిర్వహణ తలుపులు కిటికీలు ఊడిపోయిన పట్టించుకోని యంత్రాంగం
## - పౌష్టికాహారం పిల్లలకు బాలింతలక? ఎలుకలక?-
## - సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నా ప్రజలు.

టేకులపల్లి సెప్టెంబర్ 23 (నిజం చెబుతాం న్యూస్)అరకొర వసతుల మధ్య అంగన్వాడీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది పిల్లలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలని మంచి ఉద్దేశంతో ప్రభుత్వాలు అంగన్వాడీ వ్యవస్థను తీసుకొచ్చిన సరైన నిధులు లేక సరైన భవనాలు లేక ఆ లక్ష్యం నీరు కారుతుందా అంటే అవునని వాదనలు వినిపిస్తున్నాయి మండలంలో అంగన్వాడీలు అద్దె భవనాలను మరియు ప్రభుత్వ పాఠశాల ఖాళీ గదులలో ఇరుకుగా ఉన్న గదులలో నిర్వహిస్తూ కాలాన్ని నెట్టుకొస్తున్నారు పౌష్టికారం అందుకోవడానికి బాలింతలు వస్తే కూర్చోవడానికి కూడా ఇబ్బందిగా ఉండే కేంద్రాలు కొంతమేర ఉన్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి అంగన్వాడీలకు భవనాలు ఏర్పాటు చేస్తారా లేదో అని చూడాలి.

### అద్దె భవనాలు మరియు ప్రభుత్వ పాఠశాల ఖాళీ గదులలో నిర్వహణ :...

మండలంలో చాలావరకు అద్దె భవనాలు మరియు ప్రభుత్వ పాఠశాల ఖాళీ గదులలో అంగన్వాడి కేంద్రాలు నిర్వహణ జరుగుతుంది కొన్ని చోట్ల అయితే బాలింతలకు కూర్చోడానికి కూడా అసౌకర్యంగా అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి మరి కొన్నిచోట్ల కిటికీలు ఊడిపోయి



తలుపులు చెడిపోయి ఎలుకలకు ఆవాసంగా మారే విధంగా అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి అంగన్వాడికేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### తలుపులు కిటికీలు ఊడిపోయిన పట్టించుకోని యంత్రాంగం...

కొన్ని అంగన్వాడి కేంద్రాలలో తలుపులు కిటికీలు ఊడిపోయిన ప్రధాన ద్వారాలకు చదలు పట్టిన పట్టించుకోకుండా యంత్రాంగం చోద్యం చూడడంవిడ్డూరం కిటికీలు తలుపులకు రంధ్రాలు పడడంతో ఎలుకలు దూరి గుడ్లు మరియు మిగతా పౌష్టికాహారాన్ని పాడుచేసి అన్ని చిందరవందరగా పడేసిన సందర్భాలు ఎన్నో ఎలుకలు ఎక్కువగా అవడంతో పౌష్టికాహారం నిల్వ ఉంచడం అంగన్వాడి టీచర్లకు కత్తి మీద సామల మారింది ఎలుకలు ముట్టిన ఆహారాన్ని బాలింతలు మరియు పిల్లలు తింటే అనారోగ్యం చెంది ఆత్మ్రతుల పాలయ్యే అవకాశాలు లేకపోలేదు చిన్న పిల్లలు మరియు బాలింతల అందించే పౌష్టికాహారం



నిల్వ ఉంచడానికి కూడా సరైన కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అనేది ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు కనీసం ప్రభుత్వ పాఠశాల ఖాళీ గదిలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలు తలుపులు కిటికీలు ఆయన సరి చేయించి అంగన్వాడి వ్యవస్థను గాడిలో పెట్టవలసిందిగా చాలా మేరకు వినతులు వెల్లువెత్తుతున్నాయి బాలింతలకు పిల్లలకు పెట్టే ఆహారంపై యంత్రాంగం దృష్టి పెట్టి కిటికీలు తలుపులు సరి చేయించి అంగన్వాడీ కేంద్రాన్ని బాగు చేయాలని కోరుకుంటున్నా ప్రజలు కోరుకుంటున్నారు.

### అంగన్వాడీలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్న ప్రజలు ...

మండలంలో చాలా మేరకు అద్దె భవనాలు మరియు ప్రభుత్వ పాఠశాల కాళీ గదులలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం నిధులు సమకూర్చి వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేయాలని పిల్లలకు బాలింతలకు అసౌకర్యం కలగకుండా అంగన్వాడీలకు నిధులు విడుదల చేయాలని వినతులు వెలువెత్తుతున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుచేయాలి

## - ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలి
## - సుప్రీంకోర్టు నిర్ణయాలు వెంటనే అమలు చేయాలి
## - తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించిన తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అలెం కోటి మాట్లాడుతూ... సుప్రీంకోర్టు నిర్ణయాలు వెంటనే అమలు చేయాలని, సుప్రీంకోర్టు రాష్ట్రానికి రిజర్వేషన్ అమలు చేసే తీర్పు ఇచ్చిందని, అదేవిధంగా కేంద్రంలో కూడా అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని గిరిజన సంఘ నాయకులు కోరారు. అసమానతలు ఉన్నంతకాలం ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు.



కొమరం భీం లక్ష్యంతో జల్, జంగిల్ ,జమీన్ హమరా అంటూ మా ఊళ్లో మా రాజ్యం అమలు చేస్తాం.. మా చట్టాల అమలు చేస్తారా లేకుంటే మాకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తారా..! తెలుసుకోండి పరిపాలకుల్లారా..? గ్రామ సభలు పెట్టకుండా ఏజెన్సీలో చట్టాలు ఉల్లంగించొద్దని పేర్కొన్నారు. ఎస్టి వర్గీకరణ కోసం మేదమనం జరుగుతుందన్నారు. పాలకులు పట్టించుకోకుంటే పోరాటం ఉదృతమవుతుందని, ఎస్ .టి వర్గీకరణ అయితే ఏజెన్సీ ప్రాంతంలో లంబాడి సామాజిక వర్గానికి సెంటు భూమి కూడా కేటాయించకుండా, మైగ్రేషన్ ఐన వలస లంబాడీలకు కట్ అప్డేట్ డేట్స్ మా డిమాండ్లో ఉన్నాయన్నారు. ఆదిమ తెగలకు అన్యాయం జరుగుతే ఊరుకోమని, ఈటిపై ప్రత్యేక కమిషన్ నియమించాలని ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసులకు జరుగుతున్న అన్యాయం పై చట్టసభల్లో ఎంపీ, ఎమ్మెల్యేలు గల మెత్తాలని, లేకుంటే ఎంతటి పోరాటానికైనా ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుందెబ్బ" సిద్ధమే నని ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొపెసర్ హరిగోపాల్ పాల్గొన్నారు. తుదండెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, తుడుం దెబ్బ లీగల్ అద్వేజర్ పొడుగు శ్రీనాథ్, తుడుం దెబ్బ జాతీయ నాయకులు రమానాల లక్ష్మయ్య, రాష్ట్ర జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, ఆదివాసీ రాష్ట్ర కన్వీనర్ పాయం సత్య నారాయణ తదితర కుల సంఘ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## - ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం అందించిన వడ్డెర సంఘం నాయకులు.




భద్రాచలం సెప్టెంబర్ 23 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్వాతంత్ర సమరయోధుడు దేశ స్వతంత్రం కోసం గొప్ప పోరాటం నడిపిన వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డే ఓబన్న జయంతి జనవరి 11న ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం అధికారిక ఉత్సవాలు జరపాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు తురక లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు కి వినతి పత్రం అందించారు అనంతరం భద్రాచలం పట్టణంలో దాదాపు 1000 కుటుంబాలు వడ్డెర సోదరులు ఉన్నారని వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా స్వాతంత్ర సమరయోధులు వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని దానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ వడ్డెర సంఘం అధ్యక్షులు గుంజ బాబు.డివిజన్ అధ్యక్షులు గుంజా ఏడుకొండలు డివిజన్ ఉపాధ్యక్షులు వల్లెపు శీను పిట్టల శివ తదితరులు ఉన్నారు.

# నాలుగోకోసారి మోసగించేందుకే. "జమిలి"

## - మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు
## - ఉత్సాహభరిత వాతరంలో కొనసాగుతున్న శాఖా మహాసభలు.

భద్రాచలం సెప్టెంబర్ 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత ఎన్నికలలో మతం పేరుతో విభజించి రాజకీయ లబ్ధి పొందిన మోది భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో జమిలీ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియంబాబురావుఆరోపించారు.సోమవారం పట్టణంలోని భూపతి రావు కాలనీ శాఖా మహాసభ సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మీడియం బాబురావు హాజరై మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో దేశాన్ని అధోగతి పాలు చేసిన మోడీ విధానాలు ప్రజలకి అర్థమవుతున్నాయని గుర్తించిన మోదీ భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో జమిలి పేరుతో మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. మణిపూర్ రాష్ట్రంతగలపడుతుంటే కనీసం ఒక్కసారి కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించని మోదీ వుక్రీన్ రష్యా యుద్ధాన్ని ఆపుతారని కాషాయ మూకలు చెప్పటం విడ్డూరమని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సైతం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి హైడ్రా తో కాలాన్ని వెళ్లబుచ్చుతుందని అన్నారు. హైడ్రా పేరుతో కబ్జాలు చేసిన ధనికుల ఇండ్లను ఆస్తులను కూల్చి వేస్తే అభ్యంతరం లేదుగానీ ఆ పేరుతో పేద ప్రజల ఇండ్ల జోలికి వస్తే సిపిఎం కచ్చితంగా అడ్డుకుంటుందని హెచ్చరించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో భద్రాచలం పంచాయతీ కూడా ఒకే పంచాయతీగాఎన్నికలనిర్వహించాలని తద్వారానే భద్రాచలంఅభివృద్ధికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.సిపిఎం గ్రామ శాఖ మహాసభలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయని మూడు సంవత్సరాల కాలంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటూ ప్రజా సమస్యలపై భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఈ మహాసభలు వేదికలుగా నిలుస్తున్నాయని బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్ రామారావు అధ్యక్షత వహించగా పార్టీ పతాకాని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి ఆవిష్కరించారు అనంతరం అమరవీరుల చిత్రపటానికి పట్టణ కార్యదర్శిగడ్డంస్వామిపూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఈ మహాసభలో భూపతి రావు కాలనీ శాఖ కార్యదర్శిగా జి జీవనజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు




సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్ లీలావతి డి సీతాలక్ష్మి జీవనజ్యోతి స్థానిక నాయకులు రాయల రాములు కాపుల రవి అప్పాయమ్మ నిర్మల సౌదామని తదితరులు పాల్గొన్నారు.

# ఎం.పి పోరిక బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేసిన రేషన్ డీలర్స్

## - రేషన్ డీలర్ల లకు గౌరవవేతనం తో పాటు కమిషన్ పెంపు అమలు చేయాలి.



భద్రాచలం సెప్టెంబర్ 23( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు:రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం ఎం.పి పోరిక బలరాం నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టో లో ప్రకటించినట్లు రేషన్ డీలర్లల కు గౌరవ వేతనం తో పాటు కమిషన్ పెంపు అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.పి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించినట్టు 5,000/- గౌరవ వేతనం విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్తానని అన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు, రావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దేవ్ సింగ్,జిల్లా ఉపాధ్యక్షురలు బి.రామా,కోశాధికారి బాలు, డీలర్లు ఏ. సంతులల్, ఎల్. చందర్, బి. వెంకన, జి హేమచంద్ర, జి కళ్యాణ్, బి బాలు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు దరావోత్ మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో వైద్య శిబిరాలు

టేకులపల్లి 23 సెప్టెంబర్ (నిజం చెబుతాం న్యూస్) సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చింతోని చెలక తండ,బద్దు తండ, కొండంగుల బోడు, కోయగూడెం, బేతంపూడి, వజ్జోని గూడెం బోడు కొత్తగూడెం గ్రామాలలో ఈరోజు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించటం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు వ్యాధులు బారిన పడకుండా ఉండడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధుల బారిన పడకుండా వ్యాధులపై అవగాహన పెంచుకొని సాధ్యమైనంతవరకు ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా ఆరోగ్యకరంగా జీవించడంపై ప్రధానంగా ప్రజలు దృష్టి పెట్టాలని దీని కొరకు వైద్య ఆరోగ్యశాఖ వారిచ్చే సూచనలు సలహాలను పాటించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరడం జరిగింది ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లోప నివారణకు కావలసిన పోషకాహారం మరియు సుఖ ప్రసవం కావడానికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి,



పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య సింగ్, నాగు బండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, ఇంద్రజ చందన, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ,కమల నాగలక్ష్మి రమా కుమారి అరుణ కుమారి లక్ష్మి బాయి,సుజాత వెంకటరమణ స్రవంతి స్వప్న అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండల పరిధిలోని వీరభద్రపురంలో హెల్త్ క్యాంప్



సెప్టెంబర్ 23(నిజం చెపుతాం న్యూస్): వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం వీరభద్రపురం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ క్యాంపు లో భాగంగా జ్వరము జలుబు దగ్గు ఒళ్ళు నొప్పులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని వైద్యం చేయడం జరిగింది జ్వరముతో బాధపడుతున్న వారి నుండి రక్తపు నమూనాలు సేకరించడం జరిగింది రక్తపు పోటు మరియు మధు మోహియా వ్యాధిగ్రస్తుల్ని పరీక్షించడం జరిగింది పరిసరాల పరిశుభ్రత మరియు మురుగు నీటి పారిశుద్ధ్యం గురించి వివరించడం జరిగింది మురుగు నీరు నిలువ ఉండడం వలన ఆ నీటిలో లార్వాలు పెరిగి దోమలుగా ఈగలుగా మారి దోమలు కుట్టడం వలన డెంగ్యూ మరియు ఫైలేరియాసిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది అదేవిధంగా ఈగలు వాలి నటువంటి ఆహార పదార్థాలను సేవించడం వలన మరియు కలుషితమైన నీరు తాగడం వలన వాంతులు విరేచనాలు అయ్యి డయేరియా వంటి వ్యాధులు వచ్చేఅవకాశం ఉన్నది కావున త్రాగే నీరు మరియు తినే హారపదార్థాలపై ఈగలు దోమలు వాలకుండా సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మెడికల్ ఆఫీసర్ రాధిక హెచ్ వి హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్ ఏఎన్ఎం లు ఆశాలు పాల్గొనడం జరిగింది.

# వరద భాదితులకు న్యాయం చేయాలి

## - నష్టపరిహారం అందించాలి
## - సింగరేణి సంస్థ వలన నష్టపోయిన భాదితులను సింగరేణి ఆదుకోవాలి
## - మణుగూరు పట్టణ వరద ముంపు ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని ఈ నెల ఒకటో తారీఖున అర్ధరాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మనుగురు కొన్ని ప్రాంతాల ప్రజలు వారి ఇళ్లల్లోకి వరద నీరు చేరాయి. మణుగూరు లో గత 30 సంవత్సరాల ఎన్నడూ లేని విధంగా వరదలు ముంచెత్తడం తో చాలా కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడ్డారు. ఇలా వరద గ్రామాలను ముంచడంలో సింగరేణి గనుల మట్టి వెలికి తీసే ప్రైవేట్ కంపెనీలు అంచలంచెలుగా మట్టిని గుట్టలుగా పోయడంతో గుట్టలపై నుండి వచ్చిన వరద నీరు మణుగూరు పట్టణాన్ని ముంచి వేసింది. ఒక్కొక్క ఇంట్లో ఐదు అడుగుల పైన వరద నీరు ప్రవహించింది. ప్రతి ఒక్కరి ఇంట్లో బొగ్గు బూడిద పేరుకు పోయింది ప్రహరీ గోడ లు కూలిపోవడం కూడా జరిగింది అదే విధంగా వరద ప్రవాహంతో ఒక్కో కుటుంబానికి భారీ నష్టమే సంభవించింది. దశాబ్ద కాలంగా కష్టపడి సంపాదించుకున్న విలువైన గృహోపకరణాలు ఇంటి సామాగ్రి ఫర్నిచర్ అన్ని వరదనీరుకి నాశనం అయ్యాయి. దిగువ మధ్యతరగతి నుండి




ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నా ప్రాంత ప్రజలపై భారీ నష్టానికి సింగరేణి కారణంగా పడింది ఈ విషయాన్ని సింగరేణి అధికారులు గుర్తించాలి . వరద ప్రవాహంలో ద్విచక్ర వాహనాలు ,కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులైన ఫ్రిడ్జ్ వాషింగ్ మెషిన్ టీవీలు ఇతర వస్తువులు, ఫర్నిచర్ వస్తువులైన సోఫా సెట్ల పరుపులు, ఏ వస్తువులు కూడా పనికిరాకుండా పోయాయి. వీటికి తోడు ఖరీదైన బట్టలు కూడా నాశనం అయ్యాయి. ఒక్క కుటుంబానికి సుమారు 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. ఈ విషయంపై సింగరేణి అధికారులు స్పందించి సర్వే చేపట్టి నష్టపరిహారం అందించవలసిందిగా కోరుతున్నాము.

# వెంటనే సాగర్ జలాలు అందించాలి పంటలను కాపాడాలి తల్లాడ మండలం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు...



సత్తుపల్లి సెప్టెంబర్ 23(నిజం న్యూస్) ఈరోజు తల్లాడ మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ మరియు రైతులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగినది యొక్క ధర్నా ముఖ్యాంశం సాగర జలాలు వెంటనే విడుదల చేసి తల్లాడ మండలంలో ఉన్న పంట పొలాలను మరియు వివిధ గ్రామాలలో ఉన్న పొలాలను మెట్ట వరి పంటలకు సాగర జలాలను అందించాలని అదేవిధంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 20,000 చొప్పున ఆదుకోవాలని డిమాండ్ చేయటం జరిగినది సాగర్ జలాలు వెంటనే అందించాలని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎన్ఎస్పి డి ఈ కి వినతి పత్రం అందజేయడం జరిగినది నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి గడ్డ శ్రీనివాసరావు కోటిరెడ్డి తదితర నాయకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమము విజయవంతం చేయడం జరిగినది

# అరుణోదయ జిల్లా అధ్యక్షులు జక్కం కొండలరావు,ప్రధాన కార్యదర్శి మెంతిని కొండలరావు ఎన్నిక



టేకులపల్లి 23సెప్టెంబర్( నిజం చెబుతాం న్యూస్ ) అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం కొత్తగూడెంలో ఆదివారం జరిగింది. జక్కం కొండలరావు అధ్యక్షతన జరిగిన జనరల్ కౌన్సిల్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పి.వేణు ప్రధాన వ్యక్తగా హాజర్కె ప్రసంగించారు. జనరల్ కౌన్సిల్ చేసిన తీర్మాణాల ను ప్రధాన కార్యదర్శి మెంతిని. కొండలరావు పత్రికలకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా జక్కంకొండలరావు( బూర్గంపాడు),జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెంతినికొండలరావు( టేకులపల్లి) ఉపాధ్యక్షులుగా బి.నర్సింగ్,(టేకులపల్లి)సహాయ కార్యదర్శి గా వి.సురేష్ కుమార్ (కొత్తగూ డెం)కోశాధికారిగా జోగి సుజాత( పాల్వంచ)ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. వీరితోపాటు 6 మంది సభ్యులను బి.లాలు(ఇల్లందు) లింబా(టేకులపల్లి)కల్పనా(లక్ష్మీదేవి పల్లి)సంధ్య (అశ్వాపురం) మడివి సంధ్య(పాల్వంచ) రవిలను జనరల్ కౌన్సిల్లో ఎన్నిక చేయడం జరిగింది.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రెండు పాడి గేదెలు మృతి

మహేశ్వరం ,సెప్టెంబర్ 23 నిజం, న్యూస్ ప్రతినిధి: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో డబిల్ గూడ గ్రామంలో రెండు పాడి గేదలు మృతి చెందాయి. డబీల్ గూడ గ్రామానికి చెందిన కర్ణం ప్రభాకర్ అనే వ్యక్తి ప్రతి రోజు పాడి పశువులు సాదుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా పశువుల గ్రాసం కోసం మేతకు తీసుకెళ్లగా తెగి పడిన కరెంట్ తీగలకు తగిలి రెండు పాడి గేదలు విలవిలలాడుతూ అక్కడికక్కడే చనిపోయాయనీ ఆయన వాపోయాడు. ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, సకాలంలో స్పందించి ఉంటే తన పశు వులు బతికేవని అంటున్నాడు. విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నాడు. ముమ్మాటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే రెండు పాడి గేదలు మృతి చెందాయని ఆయన చెప్పారు. కరెంటు వైర్లు తెగిపడిన విషయం అధికారులకు తెలుసిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేశారనీ అయన బోరున విలపించాడు. తన రెండు పాడి పశువులు చనిపోవడం వల్ల తనకు లక్షా నలభై వేల రూపాయల నష్టం కలిగిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం



చేయాలని, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు టి . యాదిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మంత్రి పొంగులేటితో కలిసి శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ పోరిక బలరాం నాయక్



భద్రాచలం సెప్టెంబర్ 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణం,ఇల్లందు మండలంలోని ముకుందాపురం,మెడికుంట,ఎల్లందుల్లపాడు, బుగ్గవాగు,బొజ్జాయిగూడెం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,భద్రాద్రి కొత్తగుడెం జిల్లా కలెక్టర్ జీతిష్ వి పాటిల్ మరియు ఐ టి డి ఏ, పి ఓ బి.రాహుల్.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ సేవా కార్యక్రమం




## - మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధి లోని కాళీమాత ఏరియా గవర్న మెంట్ స్కూల్ లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ, మానవహారం, "స్వచ్ఛ భారత్ మిషన్" గురించి వ్యాసం, రన్ మారథాన్, మరియు తడి చెత్త, పొడి చెత్త గురించి విద్యార్థులకి అవగాహన కల్పించడం జరిగినది మరియు శివలింగపురం చెర్వు కట్ట పై బతుకమ్మ ఘాట్ ని "మాస్ క్లీనిలెస్ యాక్టివిటీ " ద్వారా చెత్త శుభ్రం చేయ డమైనది ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ ఈ మెప్మా టిఎంసి ఎస్ హెచ్ జి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# పాముకాటుకు గురైన విద్యార్థికి ఆర్థికసహాయం అందజేత

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 23(నిజం చెపుతాం ) పాముకాటుతో గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బీసి హాస్టల్ గిరిజన విద్యార్థి రమావత్ రొహిత్ కు దాతల సహాయంతో జమ చేసిన ఆర్థిక సహాయాన్ని విద్యార్థి తల్లి సుశీల(రజిత) కు సోమవారం రోజున హాస్పిటల్ లో అందజేశారు. సామాజీక మాధ్యమాల స్పందిచిన దాతలు



59,000 వేల రూపాయలను సహాయంగా అందించారు . మొత్తం అమౌంట్ ను గాలిపెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని , ఉపాధ్యాయులు అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి, తుంకుంట నరేందర్ రెడ్డి, వార్డెన్ గంగయ్య సమక్షంలో జమ అయిన అమౌంట్ ని అందజేశారు. విద్యార్థి కుటుంబ సభ్యులు దాతలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.